జైత్ర
మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

PRGI NO TGTEL/26/A2948

జ్యోతి శ్వేత
JYYOTHI SHWETHA
దినపత్రిక

హైదరాబాద్, విజయవాడ ॥ సంపుటి:1 ॥ సంచిక: 131 ॥ మంగళవారం ॥ 6-10-2026 ॥ పేజీలు: 8 ॥ వెల 3/-




06 అక్టోబర్ 2026 - మంగళవారం శ్రీ పరాభవ నామ సంవత్సరం దక్షిణాయనం - వర్ష ఋతువు భాద్రపద మాసం - కృష్ణపక్షం సూర్యోదయం - ఉ. 6:10 సూర్యాస్తమయం - సా. 5:57 తిథి ఏకాదశి రా. 12:36ం వరకు తరువాత ద్వాదశి సంస్కృత వారం భౌమ వాసరః నక్షత్రం ఆశ్లేష రా. 10:15 వరకు తరువాత మఖ యోగం సిద్ధ ఉ. 7:13 వరకు కరణం బవ మ. 1:21 వరకు భాలవ రా. 12:36ం వరకు వర్జ్యం ఉ. 11:29 నుండి మ. 1:02 వరకు దుర్ముహూర్తం ఉ. 8:32 నుండి ఉ. 9:19 వరకు రా. 10:51 నుండి రా. 11:39 వరకు రాహుకాలం మ. 3:00 నుండి సా. 4:29 వరకు యమగండం ఉ. 9:07 నుండి ఉ. 10:35 వరకు గుళికాకాలం మ. 12:04 నుండి మ. 1:32 వరకు బ్రహ్మముహూర్తం తె. 4:34 నుండి తె. 5:22 వరకు అమృత ఘడియలు రా. 8:44 నుండి రా. 10:16 వరకు అభిజిత్ ముహూర్తం ఉ. 11:40 నుండి మ. 12:27 వరకు గమనిక: "ం" అనగా మరుసటి రోజున



# వేములవాడ పనులు వేగవంతం

### పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశం

### నాణ్యత, సమన్వయానికి ప్రాధాన్యత.. ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబాటు

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కొనసాగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని శాఖల వారీగా పరిశీలించి అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు.

రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 5 :సమీక్షలో ఇప్పటికే పూర్తయిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న నిర్మాణాలు, పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలపై విస్తృతంగా చర్చించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న మౌలిక సదుపాయాల పనులను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఆలయ పరిసరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. వేములవాడ (మిగతా 2వ పేజీలో)

# రామప్పకు ముప్పు లేదు

### వెంకటాపూర్ ప్రాజెక్టుపై శాస్త్రీయ అధ్యయనం తర్వాతే నిర్ణయం: సింగరేణి

### వారసత్వ సంపద పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని స్పష్టం

### అపోహలను నమ్మొద్దని యాజమాన్యం విజ్ఞప్తి

ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయానికి సింగరేణి మైనింగ్ కార్యకలాపాల వల్ల ముప్పు పొంచి ఉందంటూ ప్రచారంలో ఉన్న వార్తలు పూర్తిగా అవాస్తవాలని సింగరేణి యాజమాన్యం స్పష్టం చేసింది. ఈ అంశంపై సోమవారం విడుదల చేసిన ప్రకటనలో యాజమాన్యం తన వైఖరిని వెల్లడించింది. ప్రజల్లో అనవసర ఆందోళనలు సృష్టించే విధంగా జరుగుతున్న ప్రచారాలను నమ్మవద్దని కోరింది. రామప్ప ఆలయ పరిరక్షణ విషయంలో సింగరేణి అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిస్తుందని తెలిపింది. ములుగు జిల్లా వెంకటాపూర్ ప్రాంతంలో ప్రతిపాదిత ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు విషయంలో అన్ని అంశాలను సమగ్రంగా పరిశీలించిన అనంతరమే ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు యాజమాన్యం పేర్కొంది.

**ములుగు, అక్టోబర్ 5 :**
ప్రాజెక్టు ప్రభావంపై శాస్త్రీయ అధ్యయనాలు పూర్తయ్యే వరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోబోమని వెల్లడించింది. పర్యావరణం, పురావస్తు సంపద, స్థానిక పరిస్థితులు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని నిపుణుల నివేదికల ఆధారంగానే తదుపరి చర్యలు ఉంటాయని తెలిపింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భారత పురావస్తు శాఖతో పాటు ఇతర (మిగతా 2వ పేజీలో)





# సీఎంపై అసభ్య పోస్టుల వ్యవహారం

### సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు

### మార్ఫింగ్ చిత్రాలతో పోస్టు చేసినట్లు ఆరోపణ

### దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

హైదరాబాద్, అక్టోబర్ 05 : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సినీ నటి సురేఖావాణిని కించపరిచేలా సామాజిక మాధ్యమా ల్లో ప్రచురితమైన ఓ పోస్టు రాజకీయ, సామాజిక వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై టీపీసీసీ సామాజిక (మిగతా 2వ పేజీలో)



# జాతీయ రహదారులు హరితం

### పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

### హరిత మార్గాల అభివృద్ధిపై దృష్టి

### పునర్వినియోగ పదార్థాలతో రహదారి నిర్మాణం

### సాంకేతికతతో పచ్చదనం పర్యవేక్షణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 05 : దేశవ్యాప్తంగా జాతీయ రహదారుల విస్తరణతో పాటు పర్యావరణ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. గత దశాబ్ద కాలంలో దేశంలోని జాతీయ రహదారుల నెట్‌వర్క్ గణనీయంగా పెరిగిన నేపథ్యంలో రహదారుల వెంట హరిత వాతావరణం ఏర్పాటుకు అనేక చర్యలు చేపడుతోంది. రహదారుల నిర్మాణం మాత్రమే కాకుండా వాటి నిర్వహణ, పచ్చదనం పెంపు, జీవ వైవిధ్య పరిరక్షణను కూడా సమానంగా పరిగణిస్తూ ముందుకు సాగుతోంది. గ్రీన్ హైవేస్ విధానం కింద జాతీయ రహదారుల వెంట భారీ స్థాయిలో మొక్కలు నాటుతున్నారు.

(మిగతా 2వ పేజీలో)



# స్వచ్ఛతే సేవగా విజ్ఞాన సాంకేతిక శాఖ ముందడుగు

### దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ

### పరిశుభ్రతపై అవగాహనకు విస్తృత చర్యలు

### పారిశుద్ధ్య కార్మికుల గౌరవానికి ప్రాధాన్యం

స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన భారత నిర్మాణ లక్ష్యంతో నిర్వహిస్తున్న "స్వచ్ఛతే సేవ" కార్యక్రమంలో కేంద్ర విజ్ఞాన సాంకేతిక శాఖ చురుకైన పాత్ర పోషిస్తోంది.



# అత్యాచార నేరస్తుల్లో భయం పుట్టించాలి జస్టిస్ పార్దివాలా

### మహిళల భద్రతపై సుప్రీంకోర్టు ఆందోళన

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 : దేశ రాజధాని ఢిల్లీతో పాటు పరిసర ప్రాంతాల్లో ఇటీవల వెలుగుచూసిన అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. మహిళలపై జరుగుతున్న లైంగిక దాడులు సమాజానికి మచ్చగా నిలుస్తున్నాయని వ్యాఖ్యానించింది. మహిళల భద్రత, గౌరవ పరిరక్షణ ప్రతి ప్రభుత్వానికి అత్యున్నత బాధ్యత అని స్పష్టం చేసింది. ఈ కేసు విచారణ సందర్భంగా న్యాయమూర్తి జె.బి.

(మిగతా 2వ పేజీలో)

# స్విట్జర్లాండ్ అధ్యక్షుడికి ఘన స్వాగతం

### భారత్ పర్యటనకు వచ్చిన గై పార్మెలిన్

### రాష్ట్రపతి భవన్‌లో స్వాగతం పలికిన రాష్ట్రపతి ద్రౌపది

### ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై దృష్టి

**న్యూఢిల్లీ, అక్టోబర్ 5 :**
స్విట్జర్లాండ్ సమాఖ్య అధ్యక్షుడు గై పార్మెలిన్‌కు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్రపతి భవన్‌లో ఘన లాంఛనప్రాయ స్వాగతం పలికారు. భారత పర్యటనకు విచ్చేసిన స్విస్ అధ్యక్షుడికి సంప్రదాయబద్ధంగా గౌరవ వందనం సమర్పించి ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాల ప్రాధాన్యం మరోసారి ప్రతిఫలించింది. (మిగతా 2వ పేజీలో)



# నేటి రాశి ఫలాలు

మేషం: భాగస్వామ్య వ్యాపారాలు లాభాల బాట పడతాయి. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకుంటారు. వృత్తి ఉద్యోగాలలో పదోన్నతులు పెరుగుతాయి. దూరప్రాంతాల బంధువులు నుంచి వచ్చిన ఆహ్వానాలు ఆశ్చర్యపరుస్తాయి. ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు.

వృషభం: బంధువులతో గృహమున ఆనందంగా గడుపుతారు. చేపట్టిన పనులు చకచకా సాగుతాయి. ఆర్థిక లావాదేవీలు అనుకూలిస్తాయి. వృత్తి, వ్యాపారాలు ఆశించిన విధంగా రాణించి విశేషమైన లాభాలు పొందుతారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు తీసుకుని ముందుకు సాగడం మంచిది.

మిథునం: ముఖ్యమైన వ్యవహారాలలో సోదరుల నుంచి కీలక సమాచారం అందుతుంది. చేపట్టిన పనులలో జాప్యం కలిగినా నిదానంగా పూర్తి చేస్తారు. ఉద్యోగస్తులకు అధికారుల అనుగ్రహం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉన్నా అవసరాలకు డబ్బు అందుతుంది. దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

కర్కాటకం: ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. చేపట్టిన వ్యవహారాలలో ఏర్పడిన అవరోధాలను అధిగమిస్తారు. వ్యాపారస్తులకు మాత్రం పెట్టుబడులు అందుతాయి. వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలి. చిన్ననాటి మిత్రులతో కష్టసుఖాలను పంచుకొంటారు.

సింహం: నిరుద్యోగుల ప్రయత్నాలు చాలా కష్టం మీద ఫలిస్తాయి. దైవ చింతన పెరుగుతుంది. కుటుంబ సభ్యులతో శుభకార్యాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు అందుతాయి. మొండి బాకీలు వసూలు అవుతాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకొంటారు.

కన్య: ఉద్యోగాలలో బాధ్యతల నుండి ఉపశమనం కలుగుతుంది. సంతానం విద్య ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. మిత్రులతో ఏర్పడిన మాటపట్టింపులు తొలగిపోతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలి. దూరపు బంధువుల మిత్రుల నుండి అందిన సమాచారం కొంత ఆనందం కలిగిస్తుంది.

తుల: ఉద్యోగాలలో ఏర్పడిన చికాకులు అధికారుల సహాయంతో రాజి చేసుకుంటారు. గృహ నిర్మాణ విషయమై ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొంటారు. విలువైన గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. బంధువుల నుంచి కీలక సమాచారం అందుతుంది. దీర్ఘకాలిక అనారోగ్య సమస్యల నుంచి బయటపడతారు.

వృశ్చికం: భూ క్రయవిక్రయాలలో నూతన లాభాలు అందుకుంటారు. ముఖ్యమైన పనులలో ఆటంకాలు ఎదురైనా అధిగమించి ముందుకు సాగుతారు. వృత్తి ఉద్యోగాలలో అధికారులతో సమస్యలు తొలగుతాయి. బంధువర్గం నుండి అవసరానికి ధన సహాయం అందుతుంది. సోదరులతో స్థిరాస్తి ఒప్పందాలు ఫలిస్తాయి.

ధనస్సు: వృత్తి ఉద్యోగాలలో జీతభత్యాల విషయమై శుభవార్తలు అందుతాయి. చిన్ననాటి మిత్రులతో శుభకార్యాలలో పాల్గొంటారు. అనారోగ్య సమస్యలు కొంత బాధిస్తాయి. రావలసిన సొమ్ము సకాలంలో చేతికి అందుతుంది. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

మకరం: ఇంటాబయట అనుకూల వాతావరణం ఉంటుంది. నిరుద్యోగులకు నూతన ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. దైవ సేవా కార్యక్రమాలపై దృష్టి సారిస్తారు. సంఘంలో విశేషమైన గౌరవ మర్యాదలు పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలుసుకుని పాత విషయాలు చర్చిస్తారు.

కుంభం: నూతన వ్యాపారాల పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి గతం కంటే మెరుగ్గా ఉంటుంది. ఋణదాతల నుండి ఒత్తిడి తొలగుతుంది. దూర ప్రయాణాలలో నూతన పరిచయాలు కలుగుతాయి. బంధువులతో ఏర్పడిన వివాదాలను పరిష్కరించుకొంటారు.

మీనం: ఉద్యోగాలలో ఎదురైన సమస్యల నుండి తెలివిగా బయటపడతారు. ధనాదాయం మార్గాలు పెరుగుతాయి. స్థిరాస్థి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. ముఖ్యమైన వ్యవహారాల్లో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. చిన్ననాటి మిత్రుల నుంచి కీలక సమాచారం అందుకొంటారు. జీవిత భాగస్వామితో విహార యాత్రలో పాల్గొంటారు.



# స్వచ్ఛతే సేవగా విజ్ఞాన సాంకేతిక శాఖ ముందడుగు

## దేశవ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాల నిర్వహణ

## పరిశుభ్రతపై అవగాహనకు విస్తృత చర్యలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5 : స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన భారత నిర్మాణ లక్ష్యంతో నిర్వహిస్తున్న "స్వచ్ఛతే సేవ" కార్యక్రమంలో కేంద్ర విజ్ఞాన సాంకేతిక శాఖ చురుకైన పాత్ర పోషిస్తోంది. సెప్టెంబర్ 17 నుంచి ప్రారంభమైన ఈ కార్యక్రమం విజ్ఞాన సాంకేతిక శాఖతో పాటు దాని స్వయంప్రతిపత్తి సంస్థలు, భారత సర్వే విభాగానికి చెందిన దేశవ్యాప్తంగా ఉన్న కార్యాలయాల్లో విస్తృతంగా కొనసాగుతోంది. పరిశుభ్రతను ప్రజల జీవనశైలిలో భాగంగా మార్చాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్యకర వాతావరణం, ప్రజల భాగస్వామ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. సమాజంలో ప్రతి వ్యక్తి పరిశుభ్రత బాధ్యతను స్వీకరించాలని అధికారులు పిలుపునిచ్చారు. కేవలం వ్యర్థాల తొలగింపుతోనే కాకుండా పరిశుభ్రమైన పరిసరాల పరిరక్షణ, ఆరోగ్యకర జీవన విధానాలపై ప్రజల్లో చైతన్యం పెంచేందుకు చర్యలు చేపట్టారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 18న విజ్ఞాన సాంకేతిక శాఖ అధికారులు స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. తమ కార్యాలయాలు, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడమే కాకుండా సమాజంలో పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు కృషి చేస్తామని సంకల్పించారు. స్వచ్ఛమైన భారత నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా ఉద్యోగులు, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం కోసం పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పరిశుభ్రత ప్రాముఖ్యత, ఆరోగ్య సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, కార్యాలయ పరిశుభ్రత వంటి అంశాలపై చర్చలు, సదస్సులు, జ్ఞాన వినిమయ కార్యక్రమాలు చేపట్టారు. ఉద్యోగుల్లో సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందించే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. పారిశుద్ధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి వారికి గౌరవం కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. వారి శ్రమ వల్లే పరిశుభ్రమైన వాతావరణం సాధ్యమవుతోందని అధికారులు పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్య పరిరక్షణ అంశాలకు ప్రాధాన్యం ఇస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్వచ్ఛతే సేవ కార్యక్రమం ద్వారా పరిశుభ్రమైన భారత నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని విజ్ఞాన సాంకేతిక శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ శాఖలు, ఉద్యోగులు, ప్రజలు, పారిశుద్ధ్య కార్మికులు కలిసి పనిచేస్తేనే స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన దేశ నిర్మాణం సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. పరిశుభ్రతపై సామాజిక చైతన్యం పెంపొందించడంలో ఈ కార్యక్రమం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# రామప్పకు ఎలాంటి ముప్పు లేదు

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిష్టాత్మక సంస్థల ద్వారా సమగ్ర అధ్యయనాలు నిర్వహించనున్నట్లు సింగరేణి పేర్కొంది. ఆయా సంస్థలు సమర్పించే శాస్త్రీయ నివేదికలు, సాంకేతిక అభిప్రాయాలను పరిశీలించిన తర్వాత మాత్రమే భవిష్యత్ కార్యాచరణను నిర్ణయిస్తామని వెల్లడించింది. వారసత్వ కట్టడాల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థగా సింగరేణి తన బాధ్యతలను పూర్తిగా గుర్తించి వ్యవహరిస్తోందని యాజమాన్యం పేర్కొంది. యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో చోటు దక్కించుకున్న రామప్ప ఆలయం తెలంగాణ గర్వకారణమని తెలిపింది. అలాంటి చారిత్రక, సాంస్కృతిక సంపదకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం కలిగించే చర్యలకు పాల్పడబోమని స్పష్టం చేసింది. వారసత్వ సంపద సంరక్షణకు సంస్థ పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొంది. మైనింగ్ కార్యకలాపాల నిర్వహణలో పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని సింగరేణి యాజమాన్యం వెల్లడించింది. చట్టబద్ధమైన అనుమతులు, పర్యావరణ ప్రమాణాలు, శాస్త్రీయ విధానాలను పాటిస్తూ మాత్రమే ప్రాజెక్టులను అమలు చేస్తామని తెలిపింది. ప్రకృతి, పర్యావరణం, స్థానిక ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొంది. రామప్ప ఆలయానికి ముప్పు ఉందంటూ జరుగుతున్న ప్రచారం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని సింగరేణి అభిప్రాయపడింది. వాస్తవ పరిస్థితులను తెలుసుకోకుండా అపోహలు వ్యాప్తి చేయడం సమంజసం కాదని సూచించింది. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, వారసత్వ సంపద సంరక్షణ మధ్య సమతుల్యత పాటిస్తూ ముందుకు సాగడమే తమ లక్ష్యమని యాజమాన్యం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతాయుతమైన విధానాలతో కార్యకలాపాలు కొనసాగిస్తామని వెల్లడించింది.

# వేములవాడ పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రంగా ఉన్నందున ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీ సంఖ్యలో భక్తులు ఆలయానికి వస్తున్న నేపథ్యంలో అవసరమైన అన్ని సదుపాయాలను కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. భక్తుల అనుభవాన్ని మరింత మెరుగుపరిచేలా ప్రణాళికాబద్ధంగా పనులు కొనసాగించాలని సూచించారు. ఆలయ అభివృద్ధి పనుల్లో నాణ్యతకు ఎట్టి పరిస్థితుల్లోనూ భంగం కలగకూడదని మంత్రి స్పష్టం చేశారు. నిర్మాణ పనులు, మౌలిక వసతుల కల్పన, రహదారులు, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు వంటి అంశాల్లో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పనుల అమలులో జాప్యం చోటుచేసుకోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ప్రతి పనికి స్పష్టమైన గడువు నిర్ణయించి అమలు పురోగతిని క్రమం తప్పకుండా సమీక్షించాలని పేర్కొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాల అమలులో ప్రజల అభిప్రాయాలు, భక్తుల అవసరాలను కూడా పరి గణనలోకి తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమా అగర్వాల్‌తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ నిర్ణీత గడువులో అన్ని కార్యక్రమాలు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# అత్యాచార నేరస్తుల్లో భయం పుట్టించాలి

(మొదటి పేజీ తరువాయి)

పార్దీవాలా చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. విచారణ సందర్భంగా జస్టిస్ పార్దీవాలా మాట్లాడుతూ మహిళలపై నేరాలకు పాల్పడే వ్యక్తుల్లో చట్టం పట్ల తీవ్రమైన భయం ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నేరం చేస్తే తప్పించుకునే అవకాశం లేదనే భావన నేరస్తుల మనసుల్లో బలంగా నాటుకుపోవాలని పేర్కొన్నారు. చట్టం కఠినంగా అమలవుతుందనే నమ్మకం ఏర్పడినప్పుడే అత్యాచారాలు, లైంగిక వేధింపుల వంటి ఘోర నేరాలను నియంత్రించడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. నేరం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం మాత్రమే కాకుండా, నేరం జరగకుండా ముందుగానే నివారించే వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ధర్మాసనం సూచించింది. మహిళలు ఎటువంటి భయం లేకుండా రాత్రింబవళ్లు సంచరించే పరిస్థితులను కల్పించడం ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన బాధ్యత అని పేర్కొంది. ప్రజల్లో భద్రతా భావన పెంపొందించే చర్యలు మరింత విస్తృతంగా చేపట్టాలని సూచించింది. మహిళలపై నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసు వ్యవస్థ మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ముఖ్యంగా విద్యాసంస్థలు, బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో నిఘాను పెంచాలని సూచించింది. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నిఘా వ్యవస్థలు, వేగవంతమైన స్పందన యంత్రాంగాన్ని సమర్థవంతంగా వినియోగించాలని పేర్కొంది. ఇటీవల దేశంలోని పలు ప్రాంతాల్లో వెలుగుచూసిన మహిళలపై దాడుల ఘటనలను పరిగణనలోకి తీసుకుని సుప్రీంకోర్టు స్వయంగా ఈ అంశాన్ని



విచారణకు స్వీకరించింది. మహిళల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేసింది. చట్ట అమలు సంస్థలు తమ బాధ్యతలను మరింత సమర్థవంతంగా నిర్వర్తించాలని, నేర నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించింది. మహిళల గౌరవం, భద్రత, స్వేచ్ఛను కాపాడడం ప్రజాస్వామ్య వ్యవస్థకు అత్యంత కీలకమైన బాధ్యత అని ధర్మాసనం స్పష్టం చేసింది. నేరస్తుల్లో చట్టం పట్ల భయం, సమాజంలో మహిళల పట్ల గౌరవం పెరిగే విధంగా ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలు చర్యలు చేపట్టాలని పేర్కొంది. మహిళలు భయరహిత వాతావరణంలో జీవించే హక్కును పరిరక్షించడం కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

# హరిత దిశగా జాతీయ రహదారులు

(మొదటి పేజీ తరువాయి)

గత ఐదేళ్లలో దేశవ్యాప్తంగా లక్షా ముప్పై రెండు వేల కిలోమీటర్లకు పైగా జాతీయ రహదారుల పరిధిలో మూడు కోట్ల అరవై ఒక లక్షలకు పైగా మొక్కలు నాటినట్లు అధికారు లు వెల్లడించారు. గాలి కాలుష్యం తగ్గించడం, మట్టికోత నివారించడం, పర్యావరణ సమతుల్యత కాపాడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యంగా కొనసాగుతోంది. మొక్కలు నాటడమే కాకుండా వాటి పెరుగుదలపై కూడా ప్రత్యేక పర్యవేక్షణ చేపడుతున్నారు. ఉపగ్రహాలు, డ్రోన్ల సాయంతో పచ్చదనాన్ని నిరంతరం పరిశీలిస్తూ నివేదికలు సిద్ధం చేస్తున్నారు. భారత అంతరిక్ష పరిశోధన సంస్థకు చెందిన జాతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్రం సహకారంతో జాతీయ రహదారుల హరిత సూచికను రూపొందించి పచ్చదనం స్థాయిని శాస్త్రీయంగా అంచనా వేస్తున్నారు. మొక్కల జీవన శాతం అధికంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. రహదారుల నిర్మాణంలో పర్యావరణ హిత పదార్థాల వినియోగానికి కూడా ప్రాధాన్యత ఇస్తున్నారు. పంట అవశేషాల నుంచి తయారు చేసిన జీవ తారు పదార్థాన్ని ప్రయోగాత్మకంగా వినియోగించడం ప్రారంభించారు. వరి గడ్డి వంటి వ్యవసాయ అవశేషాలను ఉపయోగించి తయారు చేసిన ఈ పదార్థం రహదారి నిర్మాణంలో ఉపయోగపడటంతో పాటు వ్యవసాయ వ్యర్థాల నిర్వహణకు కూడా ఉపయోగకరంగా మారుతోంది.

# స్విట్జర్లాండ్ అధ్యక్షుడికి ఘన స్వాగతం

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో భారత ప్రభుత్వం తరఫున పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ గౌరవ వందనాన్ని స్వీకరించి భారత సాయుధ దళాల దళాలను పరిశీలించారు. అనంతరం ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య పరస్పర పరిచయ కార్యక్రమం జరిగింది. భారత్, స్విట్జర్లాండ్ దేశాల మధ్య దశాబ్దాలుగా కొనసాగు తున్న స్నేహపూర్వక సంబంధాలు వాణిజ్యం, పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, విద్య, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక రంగాల్లో విస్తరించాయి. తాజా పర్యటన ద్వారా ఈ సంబంధాలు మరింత బలోపేతం కావచ్చని అధికారులు భావిస్తున్నారు. పరస్పర ప్రయోజనాలకు అనుగుణంగా సహకారాన్ని విస్తరించేందుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయి.

# సీఎంపై అసభ్య పోస్టుల వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

మాధ్యమాల విభాగం రాష్ట్ర కార్యదర్శి, న్యాయవాది కైలాశ్ సజ్జన్ హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయిస్తూ అధికారిక ఫిర్యాదు చేశారు. ప్రజాప్రతినిధులు, మహిళల గౌరవాన్ని దెబ్బతీసేలా ఉన్న ఈ పోస్టుపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఫిర్యాదు ప్రకారం 'డిగ్‌టీవీ తెలుగు (డిగ్‌టీవీ ప్యారడీ)' పేరుతో నడుస్తున్న ఒక ఎక్స్ ఖాతాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నటి సురేఖావాణి చిత్రాలను మార్ఫింగ్ చేసి అసభ్యకర వ్యాఖ్యలతో కూడిన పోస్టు ప్రచురించారని పేర్కొన్నారు. ఈ పోస్టు ద్వారా ముఖ్యమంత్రి వ్యక్తిగత ప్రతిష్ఠను దెబ్బతీయడమే కాకుండా ప్రభుత్వంపై ప్రజల్లో అపోహలు, ద్వేష భావనలు రెచ్చగొట్టే ప్రయత్నం జరిగిందని ఆరోపించారు. అదేవిధంగా ఒక మహిళా నటిని లక్ష్యంగా చేసుకుని ఆమె గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహ రించడం కూడా అత్యంత బాధ్యతారాహిత్యమని ఫిర్యాదులో పేర్కొన్నారు. సామాజిక మాధ్యమాల్లో ఇటువంటి పోస్టులు వేగంగా వ్యాప్తి చెందడం వల్ల వ్యక్తుల ప్రతిష్ఠకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని, ముఖ్యంగా మహిళలపై అభ్యంతరకర ప్రచారం సమాజంలో ప్రతికూల ప్రభావం చూపుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత ఖాతాపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులను గుర్తించాలని ఫిర్యాదులో విజ్ఞప్తి చేశారు. ఫిర్యాదును స్వీకరించిన హైదరాబాద్ నగర సైబర్ క్రైమ్ పోలీసులు ప్రాథమిక విచారణ అనంతరం కేసు నమోదు చేసినట్లు సమాచారం. పోస్టు ప్రచురించిన ఖాతా నిర్వాహకుల వివరాలు, ఉపయోగించిన సాంకేతిక వనరులు, పోస్టు



మూలాలను గుర్తించే ప్రక్రియను ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు. అవసరమైన డిజిటల్ ఆధారాలను సేకరిస్తూ దర్యాప్తును ముందుకు తీసుకెళ్తున్నారు.

ఈ ఘటన మరోసారి సామాజిక మాధ్యమాల బాధ్యతాయుత వినియోగంపై చర్చకు తెరలేపింది. అసత్య ప్రచారం, మార్ఫింగ్ చిత్రాలు, వ్యక్తిగత దూషణలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నారు. దర్యాప్తు పూర్తయిన అనంతరం బాధ్యులపై తగిన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అధికార వర్గాలు వెల్లడించాయి.

శ్వేత

సంపాదకీయం

మంగళవారం 6-10-2026

# వదలని మహామ్మారులు!?

ప్రపంచాన్ని మహామ్మారులు వదలట్లేదు. మొన్న కరోనా, నిన్న ఎబోలా.. నేడు మరోటి. ఇలా ప్రపంచాన్ని ఎదో ఒక వ్యాదితో అతలాకుతలం చేస్తున్నాయి. కరోనాతో ప్రపంచాని అతలాకుతలం చేసింది ప్రతీ ఒక్కరికి తెలిసిందే. ఇప్పటికీ ఆ పీడకలనుంచి ఇకా కోలుకోలేదు. ఆ తరువాత ఎబోలా వ్యాధి కొన్ని దేశాలపై ముప్పెట దాడి చేసి అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై ఎనలేని దెబ్బకొట్టింది. ఇలాంటి విపత్తునుండి ప్రపంచం బయటపడక ముందే రష్యాలో మరో వింత వ్యాధి అక్కడి ప్రజలను భయపెడుతోంది. తాజాగా సైబీరియాలోని ఓ పరిశోధన కేంద్రంలో పనిచేసే ల్యాబ్? టెక్నీషియన్? తెలియని ఇన్ఫెక్షన్?తో మరణించడంతో, అధికారులు ముందు జాగ్రత్త చర్యగా వందల మందిని క్వారంటైన్?లో ఉంచారు. అమెరికా విదేశాంగ శాఖ ఈ వార్తపై స్పందించింది. ఈ ఇన్?ఫెక్షన్?/ వ్యాధి గురించి కచ్చితమైన సమాచారాన్ని వెంటనే విడుదల చేయాలని మాస్కోను కోరింది.అమెరికా విదేశాంగ శాఖకు చెందిన ఓ అధికారి మీడియాతో మాట్లాడుతూ, ఆగ్నేయ సైబీరియాలో వెలుగుచూసిన ఈ ఇన్?ఫెక్షన్ వ్యాధి గురించి తమకు సమాచారం ఉందని అన్నారు. ఈ పరిస్థితిని అమెరికా వ్యాధి నియంత్రణ, నివారణ కేంద్రాల(సీడీసీ)తో పాటు ఇతర సంస్థలు నిశితంగా పరిశీలిస్తున్నట్లు తెలిపారు. మరోవైపు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ మాజీ అధికారి డాన్ హాఫ్?మెన్ మాట్లాడుతూ, ఈ ఘటనకు సంబంధించిన సమాచారాన్ని అమెరికా గూఢచార యంత్రాంగం సేకరిస్తున్నట్లు తెలిపారు. రష్యాలో అత్యంత ప్రమాదకర ప్లేగ్.. అవుట్ బ్రేక్ అయింది. భయానకంగా విస్తరిస్తోంది. ఓ మరణం సైతం సంభవించింది. వందలాదిమంది క్వారంటైన్ లోకి వెళ్లారు కూడా. ఈ సంఘటనతో ఉలిక్కిపడిందా దేశం. తక్షణ నివారణ చర్యలను తీసుకుంటోంది. అటు అమెరికా సైతం దీనిపై ఆరా తీస్తోంది. ప్లేగ్ అవుట్ వ్యాప్తి చెందిన ఉదంతంపై రష్యాతో సంప్రదింపులు జరుతున్నామని, సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటోన్నామని వైట్ హౌస్ వెల్లడించింది. సైబీరియాలో గల ఓ రహస్య ప్లేగ్ రీసెర్చ్ ల్యాబ్‌లో అనుకోకుండా చోటుచేసుకున్న ప్రమాదం వల్ల ప్లేగ్ అవుట్ బ్రేక్ అయినట్లు రష్యా చెబుతోంది. ఇర్కుట్స్క్ యాంటీ ప్లేగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో పనిచేస్తోన్న సైంటిస్ట్ దారియా షిపిలోవా దీని బారిన పడ్డారు. న్యుమోనియాతో హఠాత్తుగా మరణించారు. ఈ ల్యాబ్ నుంచి అత్యంత ప్రమాదకరమైన లైవ్ బ్యాక్టీరియా బయటకు వచ్చిందనే అనుమానాలతో వందలాది మందిని స్థానిక అధికారులు క్వారంటైన్‌లో ఉంచారు. ప్లేగ్ వ్యాప్తి చెందడానికి కారణం అయ్యే లైవ్ బ్యాక్టీరియా ఉన్న ల్యాబ్ టెస్ట్ ట్యూబ్‌ను ఆ సైంటిస్ట్ ప్రమాదవశాత్తూ పగలగొట్టినట్లు రీసెర్చ్ సెంటర్ ప్రాథమికంగా అంచనా వేసింది. మరణించడానికి కొద్ది గంటల ముందు ఈ విషయాన్ని దారియా స్వయంగా ఆసుపత్రి సిబ్బందికి వివరించినట్లు రష్యా మీడియా తెలిపింది. అప్పటివరకు ఆరోగ్యంగా ఉన్న ఆమె.. టెస్ట్ ట్యూబ్ పగిలిన తర్వాత తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌తో ఆసుపత్రిలో అడ్మిట్ అయ్యారు. రెండు రోజుల్లోనే మరణించారు. మంగోలియా సరిహద్దుకు ఆనుకుని ఉండే బురియాటియాలో ఉంటుందీ రీసెర్చ్ సెంటర్. దీంతో అటు మంగోలియా కూడా నివారణ చర్యలను తీసుకుంటోంది. ఆమె మరణం తరువాత రష్యా ప్రభుత్వం వేగంగా స్పందించింది. కాంటాక్ట్ ట్రేసింగ్‌ను ప్రారంభించింది. దారియాకు ట్రీట్మెంట్ అందించిన ఆసుపత్రిలో దాదాపు 200 మందిని క్వారంటైన్ చేసింది. ఈ రీజియన్ లోని ఆసుపత్రుల్లో ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేసింది. ఈ మరణానికి గల అసలు కారణం న్యూమోనిక్ ప్లేగ్ అని ప్రాథమికంగా నిర్ధారించిందక్కడి ప్రభుత్వం. ఎర్సినియా పెస్టిస్ అనే ప్రమాదకరమైన బ్యాక్టీరియా వల్ల ప్లేగ్ వ్యాధి సంభవించినట్లు తేల్చింది. మధ్య యుగంలో పలువురి ప్రాణాలను బలిగొన్న బ్లాక్ డెత్ మహమ్మారికి ఈ బ్యాక్టీరియానే కారణం. సాధారణంగా ప్లేగ్‌లో బుబోనిక్, న్యుమోనిక్, సెప్టిసిమిక్ అనే మూడు రూపాలు ఉంటాయి. వీటిలో శ్వాసకోశ వ్యవస్థపై నేరుగా దాడి చేసే న్యూమోనిక్ ప్లేగ్ అత్యంత వేగంగా వ్యాపిస్తుంది. జ్వరం, శ్వాస ఆడకపోవడం, దగ్గు వంటి ప్రాథమిక లక్షణాలు ఇందులో కనిపిస్తాయి. అదే ఇప్పుడు రష్యాలో అవుట్ బ్రేక్ అయినట్లు వార్తలొస్తోన్నాయి. ఈ నేపథ్యంలో మాస్కో హెల్త్ నిపుణులు రంగంలోకి దిగారు. శానిటేషన్ వింగ్ చీఫ్ డాక్టర్ అన్నా పోపోవా స్వయంగా ఉన్నతాధికారులతో కలిసి సైబీరియా చేరుకుని ఈ ల్యాబ్ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరుపుతున్నారు. ప్రస్తుతం పరిస్థితి నియంత్రణలోనే ఉందని, ప్రజలు ఎలాంటి వదంతులను నమ్మవద్దని కోరారు. సైబీరియాలోని యాంటీ–ప్లేగ్? పరిశోధన కేంద్రంలో ఇటీవల ఓ ప్రమాదం జరిగినట్లు సీఎన్ఎస్ వార్త సంస్థ నివేదించింది. ఆ తర్వాత అక్కడ పనిచేసిన ఒక ల్యాబరేటరీ టెక్నీషియన్? తెలియని ఇన్?ఫెక్షన్?తో మరణించారు. ఇర్కుట్స్క్? సమీపంలోని షెలెఖోవ్?లో ఉన్న యాంటీ–ప్లేగ్? రీసెర్చ్? ఇన్?స్టిట్యూట్?లో ఈ ఘటన జరిగిందని రష్యా ప్రభుత్వ వార్త సంస్థ టాస్ పేర్కొంది. మరోవైపు అంటువ్యాధుల పర్యవేక్షణ సంస్థ రోస్పోట్రెబ్నాడ్జోర్? దీనిపై కీలక విషయాలు వెల్లడించింది. సదరు ఉద్యోగి మరణానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదని పేర్కొంది. అతనికి న్యుమెనియా లాంటి లక్షణాలు మాత్రం కనిపించాయని, అయితే ఆ వ్యాధి లేదా ఇన్?ఫెక్షన్ ఏమిటో ఇంకా నిర్ధరణ చేయాల్సి ఉందని పేర్కొంది. ఇర్కుట్స్క్? , షెలెఖోవ్? నగరాల్లో పారిశుద్ధ్యం లేక అంటువ్యాధులు బాగా ప్రబలుతున్నాయని రోస్పోట్రెబ్నాడ్జోర్? పేర్కొంది. ఏది ఏమైనపప్పటికీ, ల్యాబ్? ఉద్యోగి మృతి కేసులో తాము ప్రత్యేక ప్రోటోకాల్?ను అమలు చేస్తున్నట్లు తెలిపింది. అయితే న్యూమోనిక్ ప్లేగ్? సంభవించి ఉండవచ్చనే ఆందోళనలు చెలరేగాయి. మరణించిన ల్యాబ్ టెక్నీషియన్? ఒక 28 ఏళ్ల మహిళ అని, ఆమె బహుశా ప్లేగ్? వ్యాధితో మరణించి ఉంటుందని బురియాటియా రిపబ్లిక్ నాయకుడు అలెక్సీ సిడెనోవ్? పేర్కొన్నారు. ప్లేగ్ వ్యాధి వ్యాపిస్తోందని వార్తల నేపథ్యంలో, ప్రధాన వైద్యాధికారులతో స్థానిక అంటువ్యాధుల నివారణ మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఆ తర్వాత ఇర్కుట్స్క్? గవర్నర్? ఇగోర్ కోబ్జెవ్? మాట్లాడుతూ, ప్రజలు ఆందోళన చెందవద్దని, ప్రశాంతంగా ఉండాలని కోరారు. షెలెఖోవ్ పరిసర ప్రాంతాల్లో అదనపు భద్రతా చర్యలు ఏర్పాటు చేశామని చెప్పారు. మరోవైపు ఇన్?ఫెక్షన్? ప్రబలిన పరిశోధన కేంద్రానికి సమీపంలో ఉన్న అల్యూమినియం కర్మాగారం తమ సిబ్బందిని ముఖానికి మాస్కులు ధరించాలని ఆదేశించింది. సదరు కర్మాగారం అధిపతి ఆర్టెమ్ ఫోమినిఖ్? మాట్లాడుతూ, ఈ ఇన్?ఫెక్షన్ వ్యాప్తిపై దేశంలో ఊహాగానాలు, రూమర్లు, పరస్పర విరుద్ధంగా ఉన్న నివేదికలు ప్రచారంలో ఉన్నాయని అన్నారు. ప్రజలు వాటిని నమ్మవద్దని, ప్రశాంతంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాదు మరణించిన ల్యాబ్? టెక్నీషియన్?తో సన్నిహితంగా ఉన్న వారందరినీ వైద్యుల పర్యవేక్షణలో ఉంచారని, ప్రస్తుతం వారిలో ఎలాంటి వ్యాధి లక్షణాలు కనిపించలేదని ఆయన అన్నారు.మరోవైపు అధికారులు ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని ప్రసూతి కేంద్రంలో ఐసోలేషన్ ప్రోటోకాల్? అమలు చేస్తున్నారు. మరోవైపు రష్యన్ అధికారులు అంతా బాగానే ఉందని చెబుతున్నప్పటికీ, అధికారులు చేపడుతున్న చర్యలు ప్రజల్లో ఆందోళన పెంచుతోంది. కాగా, గతంలో రోస్పోట్రెబ్నాడ్జోర్?కు నాయకత్వం వహించిన ఒనిషెంకో మాట్లాడుతూ, ఇది ప్లేగ్ వ్యాధి కాకపపోవచ్చు అని అభిప్రాయపడ్డారు. ఇంకా ఇది ఏమిటో నిర్ధరించబడలేదని, కానీ ఆ వ్యాధి వ్యాపించే అవకాశం లేదని అన్నారు.యెర్సినియో పెస్టిస్? అనే బాక్టీరియా వల్ల ప్లేగ్ వ్యాధి సోకుతుంది. ఇందులో ఉండే మూడు రకాల్లో న్యుమోనిక్ ప్లేగ్ ఒకటి. ఈగలు, జంతువులు, సంపర్కం ద్వారా వ్యాపించే ప్లేగ్? కంటే, ఇది చాలా భిన్నంగా ఉంటుంది. న్యుమోనిక్ ప్లేగు శ్వాసకోశ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుంటుంది. అంతేకాదు గాలి ద్వారా మానవుల్లో ఒకరి నుంచి మరొకరికి సోకుతుంది. యూఎస్? సెంటర్స్? ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ వారి పత్రాల ప్రకారం, న్యుమోనిక్ ప్లేగు సోకిన వారిలో అధిక జ్వరం, తలలో అసౌకర్యం, అలసట వంటి లక్షణాలు ఉంటాయి. ఆ తర్వాత వేగంగా న్యుమోనియా, శాసతీసుకోవడంతో ఇబ్బందులు, ఛాతీలో అసౌకర్యం, దగ్గు, అప్పుడప్పుడు రక్త స్రావం లేదా ద్రవరూపంలో స్రావాలు బయటపడడం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. ఏది ఏమైనా మరో పెనువిపత్తుగా మారకముందే హెల్త్ నిపుణులు అప్రమత్తమై వ్యాధి వ్యాప్తి చెందకుండా అరికట్టాలని విశ్లేషకులు సూచిస్తున్నారు.





# విజయవాడ ఉత్సవ్-2.౦కు ఆహ్వానం!

ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనం చేసుకుని దివ్య ఆశీస్సులు పొందడంతో పాటు విజయవాడ నగర ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక, కళా వైభవాన్ని స్వయంగా ఆస్వాదించాలని కేంద్రమంత్రులతో పాటు ఢిల్లీ సీఎంను కోరారు. అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ ఉత్సవ్--2.0ను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పున్నమిఘాట్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం, సిద్ధార్థ కళాశాల ప్రాంగణాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. విజయవాడ ఉత్సవ్--2.0కు దేశవ్యాప్తంగా ప్రముఖులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించే ప్రక్రియ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామికవేత్తలను సైతం ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో కేశినేని చిన్ని, సత్యకుమార్ యాదవ్, హరీష్ బాలయోగి కలిసి కేంద్ర మంత్రులతో పాటు ఢిల్లీ సీఎంను ఆహ్వానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహించడమే లక్ష్యంగా ఏర్పాట్లు సాగుతున్నాయి.

# ఆరు స్థానాల్లో ఉప పోరు.. నేతలకు అగ్ని పరీక్ష!

**ఆరు స్థానాల్లో ఉప పోరు.. నేతలకు అగ్ని పరీక్ష**

**తమిళనాడులో విజయ్‌కు తొలి రాజకీయ పరీక్ష**

**నందిగ్రామ్.. రెజీనగర్‌లో హైఓల్టేజ్ ఫైట్**

**అక్టోబర్ 9న ఫలితాలు.. ఎవరి బలం ఎంత?**

అద్వైత, ఢిల్లీ అక్టోబర్ 5: దేశంలో ఉప ఎన్నికల సందడి నెలకొంది. ఇవాళ నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలో మొత్తం ఆరు స్థానాలకు పోలింగ్ జరగనుంది. వీటిలో ఐదు అసెంబ్లీ స్థానాలు కాగా.. ఒకటి లోక్‌సభ స్థానం. తమిళనాడులో మదురంతకం (ఎస్సీ), ధారాపురం (ఎస్సీ), పశ్చిమ బెంగాల్‌లో నందిగ్రామ్, రెజీనగర్, పుదుచ్చేరిలో తట్టంచావడి అసెంబ్లీ స్థానాలకు, అసోంలోని నాగావ్ లోక్‌సభ స్థానానికి పోలింగ్ నిర్వహించనున్నారు. అక్టోబర్ 9న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. దీంతో ఈ ఆరు స్థానాల ఉప ఎన్నికల ఫలితాలపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

తమిళనాడులోని మదురంతకం, ధారాపురం స్థానాలు ప్రత్యేక ఆసక్తిని రేపుతున్నాయి. అప్పటి ఎమ్మెల్యేల రాజీనామాలతో ఈ రెండు స్థానాలు ఖాళీ కావడంతో ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. టీవీకే, డీఎంకే, ఏఐఏడీఎంకే మధ్య త్రిముఖ పోటీ నెలకొనడంతో ఫలితాలు ఆసక్తికరంగా మారాయి. ముఖ్యమంత్రి, టీవీకే అధినేత విజయ్ స్వయంగా ప్రచారంలో చురుగ్గా పాల్గొనడం ఈ ఎన్నికలకు మరింత ప్రాధాన్యం తెచ్చింది. రెండు స్థానాల్లో విజయం సాధిస్తే అసెంబ్లీలో టీవీకే బలం పెరగడంతో పాటు.. విజయ్ ప్రభుత్వంపై ప్రజల అభిప్రాయానికి ఇది ఒక కీలక సంకేతంగా మారే అవకాశం ఉంది.



పశ్చిమ బెంగాల్‌లో నందిగ్రామ్, రెజీనగర్ ఉప ఎన్నికలపై కూడా తీవ్ర ఉత్కంఠ నెలకొంది. నందిగ్రామ్ స్థానం సీఎం సువేందు అధికారి రాజీనామాతో ఖాళీ కాగా.. రెజీనగర్ స్థానం హుమాయున్ కబీర్ రాజీనామాతో ఖాళీ అయింది. నందిగ్రామ్‌లో బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటీ ఆసక్తికరంగా మారగా.. రెజీనగర్‌లో టీఎంసీ, కాంగ్రెస్, ఏజేయూపీతో పాటు తిరుగుబాటు టీఎంసీ వర్గం బరిలో ఉండటంతో పోరు బహుముఖంగా మారింది. ఓటర్ల జాబితా ూ×= అంశం కూడా రాజకీయ చర్చలో కీలకంగా మారడంతో ఈ ఫలితాలు పార్టీల భవిష్యత్ వ్యూహాలపై ప్రభావం చూపే అవకాశం ఉంది. ఇక పుదుచ్చేరిలో తట్టంచావడి అసెంబ్లీ స్థానానికి, అసోంలో నాగావ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ముఖ్యమంత్రి ఎన్. రంగసామి మరో నియోజకవర్గాన్ని కొనసాగించేందుకు తట్టంచావడి స్థానానికి రాజీనామా చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. అసోంలో కాంగ్రెస్ ఎంపీ ప్రద్యుత్ బోర్దోలోయ్ రాజీనామాతో నాగావ్ లోక్‌సభ స్థానం ఖాళీ అయింది. మొత్తంగా చూస్తే.. ఈ ఆరు ఉప ఎన్నికలు ఖాళీ స్థానాలను భర్తీ చేయడానికే పరిమితం కావడం లేదు. ఆయా రాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్ష పార్టీల బలాబలాలు, ముఖ్య నేతల రాజకీయ ప్రతిష్ఠ, భవిష్యత్ ఎన్నికల వ్యూహాలకు ఇవి ఒక పరీక్షగా మారాయి. అక్టోబర్ 9న వెలువడే ఫలితాలు ఏ పార్టీకి ఊపు ఇస్తాయో.. ఎవరి వ్యూహాలకు బ్రేక్ వేస్తాయో చూడాలి.

# భూసేకరణ మంటలు

## రైతుల భూములపై ప్రైవేట్ సంస్థ కన్ను?

### 570 ఎకరాల భూముల కోసం రైతుల ఆందోళన

అద్వైత అనకాపల్లి జిల్లా అక్టోబర్ 5: అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం గోరపూడిలో భూసేకరణ అంశం ఉద్రిక్తతకు దారితీసింది. సెజ్ కోసం సుమారు 570 ఎకరాల భూములను సేకరించేందుకు రెవెన్యూ, ఏపీఐఐసీ అధికారులు రావడంతో రైతులు ఆందోళనకు దిగారు. తమకు న్యాయమైన పరిహారం చెల్లించకుండా భూములు ఖాళీ చేయించే ప్రయత్నం చేస్తున్నారని



రైతులు ఆరోపించారు. ఎకరాకు రూ.60 నుంచి రూ.70 లక్షల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. పరిహారం చెల్లించిన తర్వాతే భూములు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ క్రమంలో అధికారులు, రైతుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో గ్రామంలో భారీగా పోలీసులు మోహరించారు. పరిహారం అంశంపై ఇప్పటికే హైకోర్టులో కేసు కొనసాగుతున్న సమయంలో భూముల స్వాధీనానికి అధికారులు ఎలా వస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు. తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా భూసేకరణకు ప్రయత్నించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గ్రామ సభ నిర్వహించకుండా భూసేకరణ ప్రక్రియ ఎలా చేపడతారని రైతులు నిలదీస్తున్నారు. ఇప్పటివరకు గ్రామ సభ తీర్మానం జరిగిందా? రైతులకు పరిహారం, పునరావాసంపై ప్రభుత్వం ఏం హామీ ఇచ్చింది? అన్న ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. ఈ వివాదానికి ప్రభుత్వం, అధికారులు స్పష్టత ఇచ్చి.. రైతుల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకుని తదుపరి చర్యలు చేపట్టాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. మరోవైపు గ్రామంలో రైతులు ఆందోళన చేస్తున్నా.. అధికారుల తీరుపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నా.. మంత్రి అనిత ఎందుకు స్పందించడం లేదన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



# పేదలకు అండగా.. బొండా ఉమా

**పేదరికంపై పోరాటం.. పేదలకు బొండా ఉమా భరోసా!**

**పేదరికంపై పోరాటం.. పేదలకు బొండా ఉమా భరోసా**

**30 మంది పేద మహిళలకు నిత్యావసర సరుకుల పంపిణీ**

**విజయవాడ సెంట్రల్‌ను పేదరిక రహితంగా తీర్చిదిద్దుతాం**

అద్వైత, విజయవాడ అక్టోబర్ 5: విజయవాడ: పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 26వ డివిజన్ చుట్టుకుంటలో ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో వితంతువులు, పేద మహిళలకు నిత్యావసర సరుకులు, బియ్యం, కూరగాయలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న బొండా ఉమా స్వయంగా సరుకులు అందజేశారు. పేదలకు సాయం చేసేందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని బొండా ఉమా పిలుపునిచ్చారు. మన డివిజన్--మన బాధ్యత కార్యక్రమంలో గుర్తించిన సుమారు 30 మంది పేద మహిళలకు ముస్లిం సమైక్య వేదిక సహాయం అందించడం అభినందనీయమన్నారు. పీ–4 వంటి కార్యక్రమాలతో పేద కుటుంబాలకు జీవనోపాధి కల్పిస్తున్నామని, విజయవాడ సెంట్రల్‌ను పేదరికం లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.



## బాలసదనంలోని చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించాలి

**ములుగు, అక్టోబర్ 5**

బాలసదనాల్లో నివసిస్తున్న చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడంతో పాటు మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలసదనాన్ని సందర్శించిన ఆయన అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు. చిన్నారుల సంక్షేమం, భద్రత, విద్య, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సందర్శన సందర్భంగా బాలికలకు అందిస్తున్న ఆహారం, వసతి, విద్యా సౌకర్యాలు, ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన వివరాలను కలెక్టర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోజువారీ ఆహార పట్టిక, పౌష్టికాహార ప్రమాణాలు, ఆరోగ్య పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై సమగ్ర సమాచారం సేకరించారు. చిన్నారుల ఆరోగ్య పరిరక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడ దని సూచించారు. బాలసదనంలో కల్పిస్తున్న వసతుల ను పరిశీలించిన కలెక్టర్, నివాస గదులు, భోజన శాల, పరిశుభ్రత నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలను పరిశీలించారు. చిన్నారులు సురక్షిత మైన, పరిశుభ్రమైన వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు సౌకర్యాలను కల్పించేం దుకు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు వారి వ్యక్తిత్వ వికాసానికి అవసర మైన కార్యక్రమాలు కూడా నిర్వహించాలని కలెక్టర్ పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్ర మాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. చిన్నారుల సంరక్షణకు సంబంధించిన అన్ని అంశాల్లో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. బాలసదనాల్లో నివసించే పిల్లలకు కుటుంబ వాతావరణాన్ని కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకు ని తక్షణమే పరిష్కరించే విధంగా వ్యవస్థను బలోపేతం చేయాలని ఆదేశించారు. చిన్నారుల సంక్షేమం ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య అంశమని కలెక్టర్ హేమంత్ సహదేవరావు పేర్కొన్నారు. వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు అందించడంతో పాటు సురక్షితమైన, సంతోష కరమైన బాల్యాన్ని అందించడం లక్ష్యమని తెలిపారు. బాలసద నాల్లోని ప్రతి చిన్నారి విద్య, ఆరోగ్యం, భద్రత, అభివృద్ధి కోసం జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి




**సుల్తానాబాద్, అక్టోబర్ 5**

ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పూర్తిస్థాయిలో పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహిం చాలని ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ బాల మాయ దేవి అధికారులను ఆదేశించారు. సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ హెల్ప్‌డెస్క్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్లకు అందిస్తున్న సేవలు, స్వీకరిస్తున్న దరఖాస్తులు, నోటీసుల పరిశీలన, అవసరమైన పత్రాల ధ్రువీకరణ తదితర అంశాల పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి దశను నిబంధ నలకు అనుగుణంగా అమలు చేయాలని సూచించారు. హెల్ప్‌డెస్క్‌ల వద్దకు వచ్చే ప్రతి ఓటరికి పూర్తి సమాచారం అందించాలని బాల మాయ దేవి అన్నారు. దరఖాస్తుల ప్రక్రియ, అవసరమైన ధ్రువపత్రాలు, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల సందేహాలను వెంటనే నివృత్తి చేస్తూ అవసరమైన సహకారం అందించాలని పేర్కొన్నారు. ఓటర్ల హక్కులను పరిరక్షించడం ఎన్నికల యంత్రాంగం ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా స్వీకరించిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి పరిష్కరిం చాలని అబ్జర్వర్ ఆదేశించారు. కొత్తగా ఓటర్లుగా నమోదు కావాలనుకునే వారు, వివరాల సవరణ కోరుతున్న వారు, పేర్ల తొలగింపు దరఖాస్తులు చేసుకునే వారికి సరైన మార్గదర్శకత్వం అందించా లని సూచించారు. హెల్ప్‌డె స్క్‌ల వద్ద పూర్తి సమాచారం అందుబాటులో ఉంచి ప్రజలకు సులభంగా సేవలు అందించాలని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించా లని అధికారులను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించిన ప్రతి దరఖాస్తును నిబంధనల మేరకు పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కరించాలని సూచించారు. ఓటర్లకు సంబంధించిన సమాచారాన్ని ఖచ్చితంగా నమోదు చేస్తూ ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. అధికారులు, బీఎల్‌ఓలు సమన్వయంతో పనిచేస్తే ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి నోటీసుల పరిశీలన, పత్రాల సేకరణ, దరఖాస్తుల ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. సాధ్యమైనంత వరకు ఓటర్లను కార్యాలయాలకు రప్పించకుండా వారి నివాసాల వద్దనే వివరాలను పరిశీలించాలని పేర్కొన్నారు. ప్రతి నోటీసు పరిష్కారంపై ప్రతిరోజూ పర్యవేక్షణ కొనసాగిం చాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పారదర్శకత, ఖచ్చితత్వం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేందుకు అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, సుల్తానాబాద్ తహసీల్దార్ బషీరుద్దీన్, ఎన్నికల అధికారులు, బీఎల్‌ఓలు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి అర్హ ఓటరికి అవకాశం కల్పించడమే ప్రధాన లక్ష్యమని అధికారులు స్పష్టం చేశారు.



## రేపోని విద్యుత్ ఉపకేంద్రంలో సామర్థ్య పెంపు

**తొర్రూరు, అక్టోబర్ 5**

తొర్రూరు డివిజన్ పరిధిలోని దంతాలపల్లి విభాగం రేపోని విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ మౌలిక సదుపాయాల బలోపేతానికి కీలకమైన పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. ఉపకేంద్రంలో ఉన్న 3.15 ఎంవీఏ సామర్థ్యం గల విద్యుత్ పరివర్తకాన్ని 5 ఎంవీఏ సామర్థ్యానికి విస్తరించి విజయవంతంగా విద్యుదీకరించారు. ఈ పనులు పూర్తికావడంతో పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా మరింత స్థిరంగా, నాణ్యంగా అందే అవకాశాలు ఏర్పడ్డాయి. విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ సామర్థ్య పెంపు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ, గృహ, వాణిజ్య అవసరాలకు అనుగుణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు తగ్గించేందుకు ఈ చర్యలు దోహదపడతాయని పేర్కొన్నారు.రేపోని 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రంలో చేపట్టిన ఈ పనులు విజయవంతంగా పూర్తవడంతో స్థానిక వినియోగదారులకు మెరుగైన సేవలు అందనున్నాయి. అధిక లోడును సమర్థవంతంగా నిర్వహించే సామర్థ్యం పెరగడంతో విద్యుత్ ఒత్తిడి సమస్యలు తగ్గే అవకాశం ఉందని అధికారులు వివరించారు. ఈ పనులను తొర్రూరు విద్యుత్ నిర్వహణ విభాగం, మహబూబాబాద్ పరీక్షా విభాగం అధికారులు సమన్వయంతో నిర్వహించారు. సంబంధిత సహాయ ఇంజినీర్లు, విభాగ ఇంజినీర్లు, సాంకేతిక సిబ్బంది సమిష్టి కృషితో పనులు నిర్ణీత గడువులో పూర్తి చేసినట్లు వెల్లడించారు. సామర్థ్య విస్తరణ అనంతరం విద్యుత్ పరివర్తకాన్ని విజయవంతంగా విద్యుదీకరించి సేవల్లోకి తీసుకువచ్చారు. దీంతో విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతం కావడంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు సిద్ధమయ్యాయని అధికారులు పేర్కొన్నారు. ప్రజలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా విద్యుత్ శాఖ పలు ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తోందని తెలిపారు.



## ప్రజావాణిలో ప్రజల సమస్యలు విన్న జిల్లా ఎస్పీ

**సంగారెడ్డి, అక్టోబర్ 5**

ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం అందించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, ఐపీఎస్ సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులను స్వయంగా కలిసి వారి సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఓపికగా విని సంబంధిత అంశాలపై పూర్తి సమాచారం సేకరించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా పోలీసు శాఖకు వచ్చే ఫిర్యాదులను నేరుగా పరిశీలించడం వల్ల సమస్యల పరిష్కారం వేగవంతమవుతుందని ఎస్పీ పేర్కొన్నారు. బాధితులు తమ సమస్యలను నిర్భయంగా వివరించేలా అనుకూల వాతావరణాన్ని కల్పించారు. ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిగణించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అందిన ఫిర్యాదులను సంబంధిత విభాగాల అధికారులకు పంపిస్తూ ప్రతి అంశంపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలని ఎస్పీ ఆదేశించారు. కేసుల విచారణలో పారదర్శకత పాటించడంతో పాటు వాస్తవాలను వెలికితీసి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు.



# ప్రజావాణి ఫిర్యాదులకు ప్రాధాన్యతతో పరిష్కారం

**నారాయణపేట, అక్టోబర్ 5**

ప్రజావాణి కార్యక్రమం ద్వారా అందుతున్న ఫిర్యాదులను అత్యంత ప్రాధాన్యతతో పరిగణించి వీలైనంత త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను స్వయంగా విని అర్జీల ను స్వీకరించారు. ప్రజల సమస్యల పరి ష్కారమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 19 ఫిర్యాదులు అందాయి. భూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, రెవెన్యూ అంశాలు, మౌలిక వసతులు తదితర సమస్యలకు సంబంధించిన అర్జీలను ప్రజలు సమర్పించారు. ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖలకు పంపించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం జరిగితే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొంటూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.

## ఆహార భద్రత అమలులో రాజీ లేదు: కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల, అక్టోబర్ 5**

జిల్లాలో ఆహార భద్రత ప్రమాణాలను పటిష్టంగా అమలు చేసి ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన ఆహారం అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఆహార భద్రత అంశాలపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజారోగ్య పరిరక్షణలో ఆహార నాణ్యత కీలకమని పేర్కొంటూ ఆహార పదార్థాల తయారీ, నిల్వ, పంపిణీ ప్రక్రియలపై నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంగన్ వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశా లలు, రెసిడెన్షియల్ హాస్టళ్లలో చిన్నా రులకు అందించే ఆహార నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నిల్వ విధా నం, వంట నీటి నాణ్యత వంటి అంశాలను తరచుగా తనిఖీ చేయాలని అధికారులకు ఆదేశించారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పౌష్టి కాహారం అందేలా చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. ఎలాంటి నిర్లక్ష్యా నికి తావులేకుండా బాధ్యతా యుతం గా వ్యవహరించాలని స్పష్టం చేశారు. జిల్లాలోని హోటళ్లు, టిఫిన్ కేంద్రాలు, వీధి ఆహార విక్రయ కేంద్రాలు, కిరాణా దుకాణాలు, సూపర్ మార్కెట్లలో ఆహార నాణ్యత తనిఖీలు క్రమం తప్ప కుండా నిర్వహించాలని కలెక్టర్ ఆదే శించారు. గడువు ముగిసిన వస్తువుల విక్రయం, నిబంధనలకు విరుద్ధమైన నిల్వలు, పరిశుభ్రత లోపాలను గుర్తిం చి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. వినియోగదారుల ఆరో గ్యా నికి ముప్పు కలిగించే పరిస్థితు లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని హెచ్చరించారు.





## బడిబాటలో పిల్లలు.. డ్రగ్స్‌కు దూరంగా యువత

**వరంగల్, అక్టోబర్ 5**

పాఠశాల చదువుకు దూరమైన విద్యార్థులను తిరిగి బడిబాట పట్టించి, వారిని మాదకద్రవ్యాలు, ధూమపానం మరియు ఇతర చెడు అలవాట్ల నుంచి రక్షించేందుకు వరంగ ల్ పోలీస్ కమిషనరేట్ వినూత్న కార్యక్ర మానికి శ్రీకారం చుట్టింది. "విద్యా ప్రేరణ" పేరుతో ప్రారం భించిన ఈ కార్యక్ర మం ద్వారా విద్యార్థు ల్లో విద్యాపట్ల ఆసక్తిని పెంపొందిం చడంతో పాటు వారి భవిష్యత్తును సురక్షి తం చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. సమాజ నిర్మాణం లో విద్య కీలక పాత్ర పోషిస్తుందనే భావన తో పోలీసు లు ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఇటీవల మాదకద్రవ్యాల వినియోగంపై నిర్వ హించిన విశ్లేషణలో చదు వు మధ్యలో మానే సిన యువత చెడు అల వాట్లకు గుర య్యే ప్రమాదం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించా రు. ఈ నేపథ్యంలో విద్యా ర్థులను తిరిగి విద్యా వ్యవస్థలోకి తీసుకురా వడం ద్వారా డ్రగ్స్ వంటి ప్రమాదకర వ్యసనాలకు దూరంగా ఉంచవచ్చని పోలీసులు భావించారు. ఈ ఆలో చనతోనే "విద్యా ప్రేరణ" కార్యక్ర మాన్ని రూపొందించి అమలు చేస్తున్నా రు. మొదటి గా వరంగల్ సబ్ డివిజన్ పరిధిలో పైలట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్ర మాన్ని చేపట్టారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో చదువు మానేసిన 42 మంది విద్యార్థులను అధికారులు గుర్తిం చారు. వారి కుటుంబ పరిస్థితులు, విద్య మానడానికి గల కారణాలను అధ్యయ నం చేసి ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ప్రతి విద్యార్థి పరిస్థితిని వ్యక్తిగతంగా పరిశీలించి తిరిగి పాఠశాలకు చేర్చేందు కు కృషి చేశారు.





# ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కారమే లక్ష్యం

**అర్జీలను కేవలం ఎండార్స్ చేసి వదిలేయకుండా శాశ్వత పరిష్కారం చూపాలి**

**ప్రజా సంతృప్తినే ప్రధాన ప్రమాణంగా తీసుకోవాలి నిర్లక్ష్యం వహించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు**

**జిల్లాను గ్రీవెన్స్ పరిష్కారంలో రాష్ట్రంలో ముందంజలో నిలపాలి**

**జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ**

విజయవాడ: అక్టోబర్ 5, 2026.

లిప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించడంతో పాటు, ప్రతి అర్జీకి నాణ్యమైన, న్యాయబద్ధమైన, శాశ్వత పరిష్కారం అందించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ ఆదేశించారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారంలో ప్రజా సంతృప్తినే ప్రధాన ప్రమాణంగా తీసుకుని, గ్రీవెన్స్ పరిష్కారంలో జిల్లాను రాష్ట్రంలో ముందంజలో నిలిపేందుకు అధికారులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, తదితర అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. రాబోయే నెల రోజుల్లో ముఖ్యమంత్రి 'ప్రజా వేదిక' కార్యక్రమం నిర్వహించే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శాఖల వారీగా అధికారుల పనితీరు, ప్రజా సమస్యల పరిష్కారం, ఫిర్యాదులపై స్పందన తదితర అంశాలపై సమగ్ర సమీక్ష నిర్వహించే అవకాశం ఉందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రతికూల నివేదికలు వచ్చే శాఖలు, అధికారులు ముఖ్యమంత్రి సమక్షంలో సమాధానం చెప్పాల్సిన పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి శాఖ ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అధికారుల పనితీరును పబ్లిక్ ఫీడ్‌బ్యాక్, రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ ఆధారంగా సమీక్షిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ఫీడ్‌బ్యాక్‌ను ప్రతి అధికారి నిశితంగా పరిశీలించుకోవాలని, తమ పరిధిలో ప్రజా సంతృప్తి ఎందుకు తక్కువగా ఉందో గుర్తించి తక్షణమే సరిదిద్దుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అధికారులు అందుబాటులో లేకపోవడం, పిటిషన్లు, ఫిర్యాదులపై సరైన స్పందన లేకపోవడంపై జిల్లా కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను స్వయంగా విని, వాటి పరిష్కారానికి నిర్దిష్ట చర్యలు చేపట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. తిరువూరు, విజయవాడ వెస్ట్ జోన్, జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో ప్రజా సంతృప్తి శాతం తక్కువగా ఉండటంపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ప్రజా సంతృప్తి తక్కువగా ఉన్న ప్రాంతాల్లో సమస్యలకు గల కారణాలను క్షేత్రస్థాయిలో గుర్తించి, ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. సంబంధిత మున్సిపల్ కమిషనర్లు, పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓలు తమ పరిధిలో ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, శాఖల పనితీరును క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా ఫీల్డ్ విజిట్స్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యాలయాల్లో కూర్చొని నివేదికలను పరిశీలించడం మాత్రమే కాకుండా, ప్రజల వద్దకు వెళ్లి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి, వాటికి అక్కడికక్కడే పరిష్కార మార్గాలు చూపేలా అధికారులు పనిచేయాలని అన్నారు. జిల్లాలోని 14 మండలాల్లో 11 మండలాలు తీవ్ర కరువు పరిధిలోకి వచ్చిన నేపథ్యంలో రైతులకు అవసరమైన సహాయం అందించడంలో ఎలాంటి జాప్యం ఉండకూడదని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వ్యవసాయ రంగానికి సంబంధించిన ప్రైమరీ, సెకండరీ, సెక్షన్ స్థాయి అధికారులు రైతుల సమస్యలపై తక్షణమే స్పందించాలని సూచించారు. రైతులకు ప్రభుత్వ పరంగా అందాల్సిన సహాయం, సేవలు సకాలంలో అందేలా సమన్వయం తో పనిచేయాలని అన్నారు. రైతులకు సహాయం అందించడంలో రాష్ట్రంలో జిల్లా ముందంజలో ఉండేలా అధికారులు ప్రత్యేక కార్యాచరణ చేప ట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. విజయ వాడ డివిజన్ పరిధిలో పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తున్న తీరుపై జిల్లా కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.



## దెందులూరులో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ పర్యటన

దెందులూరు (దుగ్గిరాల), అక్టోబర్ 5: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్స్ మరియు స్టాంప్స్ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ సోమవారం దెందులూరు నియోజకవర్గంలో పర్యటించారు. ఈ సందర్భంగా పెదవేగి మండలం దుగ్గిరాల ప్రధాన కూడలి వద్ద మంత్రి అనగాని సత్యప్రసాద్ కి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, కూటమి శ్రేణులతో కలిసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ముఖ్య నేతలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారు మంత్రి అనగాని గారికి స్వయంగా పేరుపేరునా పరిచయం చేశారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ వద్ద ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా నాగేశ్వరరావు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఇటీవల నాగేశ్వరరావు తండ్రి శ్రీ వడ్లపట్ల పెద రామబ్రహ్మం స్వర్గస్తులైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి దుగ్గిరాలలోని ఓఎస్డీ నాగేశ్వరరావు గారి నివాసానికి స్వయంగా విచ్చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన స్వర్గీయ పెద రామబ్రహ్మం చిత్రపటానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యుల వద్దకు వెళ్లి వారి ఓదార్చారు. పెద రామబ్రహ్మం పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆ కుటుంబానికి తామంతా ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు , అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు..



## భవాని ఐలాండ్‌కు స్వచ్ఛాంధ్ర అవార్డు

స్వచ్ఛాంధ్ర అవార్డ్స్--2026లో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రం భవానీ ఐలాండ్‌కు పురస్కారం లభించింది. సోమవారం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్, ఎమ్మెల్సీ వర్ల రామయ్య, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, వీఎంసీ ధ్యానచంద్ర హెచ్‌ఎం చేతుల మీదుగా జిల్లా పర్యాటక అధికారి డాక్టర్ కొల్లేటి రమేష్ అవార్డును అందుకున్నారు.




## అగ్రీప్రెన్యూర్‌షిప్, ఆధునిక సాంకేతికతపై ప్రత్యేక దృష్టి

**ప్రణాళిక రూపకల్పన సమావేశంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో అమరావతి ఎకనమిక్ రీజియన్ (ఏఈఆర్) కీలకపాత్ర పోషించనుందని.. పారిశ్రామిక రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. అమరావతి ఎకనమిక్ రీజియన్‌లో ఎన్‌టీఆర్ జిల్లా చురుకైన పాత్ర పోషించగలదని ఆకాంక్షించారు. నవ్య రాజధాని అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా, దానిచుట్టూ ఉన్న జిల్లాలను అనుసంధానిస్తూ అమరావతి ఎకనామిక్ రీజియన్ పేరుతో భారీ ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఇందుకు సంబంధించిన ప్రణాళికల రూపకల్పనలో భాగంగా మేధోమథన చర్చలు, వర్క్‌షాప్‌లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్‌లో ఏఈఆర్ ప్రణాళికపై జిల్లాస్థాయి సమావేశం జరిగింది. ఇందులో ఎల్‌ఈఏ అసోసియేట్స్ (ఏఈఆర్‌పీ) బృంద సభ్యులతో పాటు ప్రణాళిక, పరిశ్రమలు, ఏపీఐఐసీ, వ్యవసాయం, అనుబంధ రంగాలు తదితర శాఖల అధికారులు హాజరుకాగా ఎన్‌టీఆర్, కృష్ణా, పశ్చిమగోదావరి, ఏలూరు, గుంటూరు, ప్రకాశం, పల్నాడు, బాపట్ల, మార్కాపురం జిల్లాలతో కూడిన అమరావతి ఎకనమిక్ రీజియన్ ప్రణాళిక రూపకల్పనలో భాగంగా ఎన్‌టీఆర్ జిల్లాలో సుస్థిర ఆర్థిక వృద్ధికి ఉన్న కీలక అవకాశాలపై చర్చించారు. హైటెక్ వ్యవసాయంతో పాటు క్వాంటం కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతికత అనుబంధ వృద్ధికీ అవకాశముందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. జిల్లాలో సేవా రంగం ఆర్థిక రంగంలో కీలకపాత్ర పోషిస్తోందని.. తొలి సవరించిన అంచనాల ప్రకారం వర్తమాన ధరల వద్ద 2024-25 జీవీఏలో వ్యవసాయ రంగం వాటా 12 శాతం, పారిశ్రామికరంగం వాటా 21 శాతం కాగా సేవా రంగం వాటా 67 శాతంగా ఉందన్నారు. జిల్లాలో నేచురల్ ఫార్మింగ్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ అభివృద్ధికీ పుష్కల అవకాశాలున్నాయన్నారు. ఇప్పటికే జిల్లాలో 40 వేల మందికి పైగా ప్రకృతి సేద్యాన్ని అనుసరిస్తున్నట్లు వివరించారు. ఏడు నియోజకవర్గాల్లోనూ ఎంఎస్ఎంఈ పార్కుల ఏర్పాటుకు చురుగ్గా అడుగులు పడుతున్నాయన్నారు. ఇన్వెస్టర్స్ డెస్క్, ల్యాండ్ బ్యాంకు చొరవతో పెద్దఎత్తున పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఐటీ, ఐటీఈఎస్ భవిష్యత్తు పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాల వృద్ధికి మరింత చొరవ చూపాల్సిన అవసరముందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ప్రస్తుతం జిల్లాలో ఉన్న పరిశ్రమలు, ప్రతిపాదిత ప్రాజెక్టులు, జిల్లా దార్శనిక ప్రణాళిక, సామాజిక ఆర్థిక నివేదిక, విపత్తు నిర్వహణ ప్రణాళికపైనా చర్చించారు.



## ఆర్యవైశ్య మండల కమిటీ ఏకగ్రీవం

కామవరపుకోట, అక్టోబర్ 5, కామవరపుకోట మండల శ్రీ వాసవి ఆర్య వైశ్య సంఘం కమిటీ ఎన్నిక స్థానిక సౌతనా సెంటర్లోని రామాలయం వద్ద ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా కాకి నారాయణ రావు, కార్యదర్శి గా జయ్యవరపు ప్రసాద్, కోశాధికారి గా కంభంపాటి దుర్గా వెంకట నాగేశ్వరరావు ( మెకానిక్ ) రాంబాబు లను ఏకగ్రీవముగా ఎంపిక చేశారు. సంఘ నియమ నిబంధనలు ప్రకారం పనిచేస్తూ సంఘ ప్రతిష్ట పెంచడానికి కృషి చేస్తామని తెలిపారు. తమ కాల పరిధిలో సంఘం తో పాటు సమాజానికి మేలైన సేవలు అందిస్తామన్నారు. నూతన కమిటీకి సంఘ సభ్యులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# 15 ప్రాంతాల్లో సేవా సేతు అభియాన్ క్యాంపులు

**పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ... పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచన**

విజయవాడ, అక్టోబర్ 05: పీఎం సూర్య ఘర్ -- ముఫ్త్ బిజ్లీ యోజనలో భాగంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన "సేవా సేతు అభియాన్" కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 4 సబ్ డివిజన్ల పరిధిలోని 15 ప్రాంతాల్లో సేవా సేతు అభియాన్ క్యాంపులు జరగనున్నాయి. ఈ సందర్భంగా సేవా సేతు అభియాన్ పోస్టర్‌ను కలెక్టర్ జి.లక్ష్మీశ సోమవారం జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. అక్టోబర్ 6, 7, 8 తేదీల్లో నిర్వహించే క్యాంపుల ద్వారా పీఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించనున్నారు. రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు ద్వారా గృహ వినియోగదారులు విద్యుత్ బిల్లులను తగ్గించుకోవడంతో పాటు స్వచ్ఛమైన, పునరుత్పాదక ఇంధనాన్ని ప్రోత్సహించవచ్చని కలెక్టర్ అన్నారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద అర్హత కలిగిన గృహ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం 1 కిలోవాట్‌కు రూ.30,000, 2 కిలోవాట్లకు రూ.60,000, 3 కిలోవాట్లు లేదా అంతకంటే ఎక్కువ



సామర్థ్యానికి గరిష్ఠంగా రూ.78,000 వరకు సబ్సిడీ అందిస్తున్నట్లు వివరించారు. ప్రత్యేక క్యాంపుల్లో ప్రజలకు పథకం అర్హతలు, దరఖాస్తు విధానం, సబ్సిడీ ప్రక్రియ, రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్ ఏర్పాటు, నెట్ మీటరింగ్ తదితర అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు, బ్యాంకర్లు, సోలార్ విక్రేతలు, విద్యుత్ శాఖ అధికారులు వినియోగదారుల సందేహాలను నివృత్తి చేయనున్నారని.. అర్హత ఉన్న ప్రతి గృహ వినియోగదారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని రూఫ్‌టాప్ సోలార్‌ను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పథకానికి సంబంధించిన మరింత సమాచారం కోసం ఏపీసీపీడీసీఎల్ 1912 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.





# సిద్ధార్థకు మేయర్ అవకాశం..?

**బొండా సిద్ధార్థకు మేయర్ ఛాన్స్ ఇవ్వాలి**

**చంద్రబాబుకు తూర్పు కాపు నేతల విజ్ఞప్తి**

**సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన సిద్ధార్థ**



అద్వైత, విజయవాడ అక్టోబర్ 5: తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బొండా సిద్ధార్థకు విజయవాడ మేయర్‌గా అవకాశం కల్పించాలని తూర్పు కాపు సామాజిక వర్గ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం సీతన్నపేట గేట్ వద్ద తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌ను త్వరలో కలిసి ఈ మేరకు వినతిపత్రం అందజేస్తామని తెలిపారు. బొండా ఉమామహేశ్వరరావు నాయకత్వంలో గత 15 ఏళ్లుగా పనిచేస్తున్నామని, ఆయన కుటుంబంతో తమకు సన్నిహిత అనుబంధం ఉందని నాయకులు పేర్కొన్నారు.

ఉన్నత విద్యను అభ్యసించి అమెరికాలో మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్నప్పటికీ వాటిని వదులుకుని ప్రజాసేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన బొండా సిద్ధార్థ గత ఐదేళ్లుగా టీడీపీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. పేదలకు జీవనోపాధి సాధనాల పంపిణీ, ఇంటింటికీ టీడీపీ, యువత, విద్యార్థులతో సమావేశాలు, ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండే యువ నాయకుడిగా సిద్ధార్థకు మేయర్ పదవి ఇస్తే నగర అభివృద్ధికి ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. విజయవాడకు యువత ఆలోచనలు, ఆధునిక దృక్పథం ఉన్న నాయకత్వం అవసరమని తూర్పు కాపు నాయకులు పేర్కొన్నారు. నగరంలో తూర్పు కాపు సామాజిక వర్గానికి గణనీయమైన ఓటు బలం ఉందని, టీడీపీకి ఆ వర్గం ఎప్పటి నుంచో అండగా నిలుస్తోందన్నారు. మేయర్‌గా అవకాశం లభిస్తే పారిశుద్ధ్యం, తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, మహిళల భద్రత, యువతకు అవకాశాలు వంటి అంశాలపై సిద్ధార్థ ప్రత్యేక దృష్టి సారిస్తారని తెలిపారు. బొండా ఉమామహేశ్వరరావు రాజకీయ అనుభవానికి సిద్ధార్థ యువ నాయకత్వం తోడైతే విజయవాడ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. సమావేశంలో ఇప్పిలి రామ్మోహన్, కర్ణం వెంకటరమణ, పిన్నింటి శ్రీను, ఇప్పిలి శ్రీను, టైల్స్ శ్రీను, శ్రీరాములు, బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగులకు భరోసానిచ్చిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ఏలూరు, అక్టోబరు 05: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదులు పరిష్కార వ్యవస్థ ( మీ కోసం) కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు డా.యం.జె.అభిషేక్ గౌడ, ఇంచార్జి జిల్లా రెవిన్యూ అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఇడి యం.ముక్కంటి, విజిలెన్స్ స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకీదేవి లు ప్రజలు నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ పిజిఆర్ఎస్, రెవిన్యూ క్లినిక్కు, ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలుపై ప్రత్యేక శ్రద్ద వహించాలని సూచించారు. ప్రజాసమస్యలు పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత నిస్తోందని, అర్జీదారులు సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజా సమస్యలు పరిష్కారంలో అధికారులు ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించకుండా పరిష్కార మార్గం చూపించాల్సిన బాధ్యత ఆయా శాఖలు అధికారులుపై ఉందని స్పష్టం చేశారు. కామవరపుకోట మండలం సాగిపాడు గ్రామానికి చెందిన గోగు చినమంగమ్మ 170/1 సర్వే నెంబరులో కల 80 సెంట్లు భూమిని హద్దులు నిర్ణయించి అప్పగించాలని కోరారు. ముదినేపల్లి మండలం పెయ్యేరు గ్రామనివాసి కొట్టి బేబీషాలిని నా తండ్రి రెవిన్యూ డిపార్ట్మెంటులో చనిపోయారు. కారుణ్య నియామకం కింద నా సోదరుడు ఉద్యోగం పొందారు కాని నన్ను, కన్న తల్లిని కూడా చూచుటలేదని, తల్లి చనిపోయినను పట్టించుకోలేదని న్యాయం చెయ్యాలని కోరారు, ఈ కార్యక్రమంలో వివిధ శాఖలు జిల్లా అధికారులు, తహశీల్దార్లు, డిప్యూటీ తహశీల్దార్లు, డివిజన్, మండల సర్వేయర్లు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు జీలకర్రగూడెంలో 2 లక్షల విలువ చేసే గేదె మృతి



కామవరపుకోట, అక్టోబర్ 5 : సోమవారం అకాల వర్షంతో పాటు పిడుగుపాటుకు మండలంలోని జీలకర్రగూడెంలో పాడి గేదె మృతి చెందింది. బాహుబలేంద్రుని మోహన్‌సింగ్‌కు చెందిన గేదె వద్ద పిడుగు పడడంతో సంఘటన స్థలంలోనే గేదె మృతి చెందింది. తాను గేదెల నుండి వచ్చిన పాల ఉత్పత్తి నుంచి వచ్చే సొమ్ము పై కుటుంబ జీవనాధారం ఆధారపడి ఉందని మోహన్‌సింగ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గేదె విలువ రు. 2 లక్షలు ఉంటుందని రైతు తెలిపారు. తాజా మాజీ సర్పంచ్ గోరింక దాసుతో పాటు టీడీపీ సీనియర్ నాయకులు కంఠమనేని అంజిమూర్తి సంఘటన స్థలానికి వెళ్లి రైతు మోహన్‌సింగ్‌కు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అక్కడ నుంచే వీఆర్వోతో పాటు పశువైద్య శాఖ అధికారికి సమాచారం అందించారు.



## రాట్నాలమ్మ అమ్మవారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలి

**ఆర్టీసీ విజయవాడ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు**

ఏలూరు, అక్టోబర్ 05:- ఏలూరు జిల్లా పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రాట్నాలమ్మ అమ్మవారిని సోమవారం ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గం జనసేన ఇంచార్జి రెడ్డి అప్పలనాయుడు దర్శించుకున్నారు.. అనంతరం రాట్నాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. తొలుత రాట్నాలమ్మ అమ్మవారి దర్శనానికి వచ్చిన రెడ్డి అప్పలనాయుడుకు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు.. అనంతరం రాట్నాలమ్మ తల్లీ సన్నిధిలో రెడ్డి అప్పలనాయుడుకి వేద పండితులు ఆశీర్వచనం అందజేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఈరోజు రాట్నాలమ్మ అమ్మవారిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సస్యశ్యామలంగా పాలించాలని ఆశయంతో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలన్న సంకల్పంతో పూజలు నిర్వహించామన్నారు.. ఆ రాట్నాలమ్మ తల్లీ దివ్య ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని, ఆ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలకు శాంతి సౌభాగ్యం కలగాలని రెడ్డి అప్పలనాయుడు గారు ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమం లో జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్, దోసపర్తి రాజు, జనసేన రవి, తదితరులు పాల్గొన్నారు..



## దీపక్ నెక్ట్జన్ సంస్థ సహకారం అభినందనీయం

ఏలూరు, అక్టోబరు 05: జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లాలో ప్రతిష్ఠాత్మకంగా డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం కింద చేపట్టిన స్మార్ట్ కిచెన్ కార్యక్రమానికి సామాజిక బాధ్యతలో భాగంగా దీపక్ నెక్ట్జన్ ( Deepak Nextgen) యండి ఏ.వి. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో రూ 32 లక్షలు విరాళ చెక్కును జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో దెందులూరులో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం కింద స్మార్టు కిచెన్ కార్యక్రమం ద్వారా అవసరమైన మౌళిక సదుపాయాలను మరింత మెరుగుపరచడం, వంటశాలలు నిర్వహణలో ఆధునిక సాంకేతికతను వినియోగించడం జరుగుతుందని తెలిపారు. స్మార్టు కిచెన్ వంటి ప్రజోపయోగ కార్యక్రమాలు అమలుకు ప్రభుత్వ యంత్రాంగంతో పాటు ప్రైవేటు సంస్థలు, పారిశ్రామిక వర్గాలు, దాతలు మరియు వివిధ సంస్థలు జూ= ద్వారా భాగస్వాములు కావడం వల్ల కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరుగుతాయని పేర్కొన్నారు. సమాజానికి తిరిగి సేవ చేయాలనే బాధ్యతతో ణవవజూఖని చీవణ్స్రవఅ సంస్థ అందించిన రూ 32 లక్షలు సహకారం ఈ కార్యక్రమానికి మరింత ఊతమివ్వనుందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక ప్రయోజన కార్యక్రమాలకు కార్పొరేటు సంస్థలు సహకారం మరింత కొనసాగాలని, మరిన్ని కార్పొరేటు సంస్థలు ముందుకు రావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## బాల్యవివాహాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

కామవరపుకోట,అక్టోబర్ 5,ప్రస్తుతం సమాజంలో ప్రేమకు ఆకర్షితులై చిన్నతనంలోనే వివాహాలు చేసుకుంటున్నారని, బాల్య దశలో వివాహాలు చేసుకోవటం నేరమని మహిళా సంరక్షణ కార్యదర్శులు ఎం భారతి, ఏ మౌనిక పేర్కొన్నారు. సోమవారం మండలంలోని రావికంపాడు హైస్కూల్ వద్ద విద్యార్థులకు కిశోర వికాసం లో భాగంగా బాల్య వివాహాల నిరోధక చట్టం, పోక్సో చట్టం, సామాజిక రుగ్మతల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# సి ఆర్ రెడ్డి ఇంజీరింగ్ కాలేజీలో అవగాహన సదస్సు




ఏలూరు, అక్టోబర్ 5, స్థానిక సి ఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు సైబర్ నేరాలు, పోక్సో, ర్యాగింగ్ మరియు మైనర్ డ్రైవింగ్ వంటి అంశాలపై ఏలూరు డీఎస్పీ శ్రీ డి శ్రావణ్ కుమార్ సోమవారం సమగ్ర అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాల సాధన కొరకు చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

20 సంవత్సరాలు పాటు తల వంచి శ్రద్ధగా చదువుకుంటే, మిగిలిన 80 సంవత్సరాలు పాటు సుఖంగా, గౌరవంగా జీవించగలుగుతారని,సైబర్ నేరాల జాగ్రత్తలు విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎదురవుతున్న ముఖ్యమైన సైబర్ నేరాల గురించి ఇన్‌స్పెక్టర్ గారు వివరించారు:

ఇద్దరు మధ్య స్నేహం విఫలమైనప్పుడు, గతంలో పంచుకున్న వ్యక్తిగత ఫోటోలను ఉపయోగించి వేధించడం ఇటీవల ఎక్కువైంది. అపరి చితుల అందమైన ఫోటోలతో తెరిచే ఫేస్ బుక్ అకౌంట్ల తో మోసపోవద్దని హెచ్చరించారు.

ఫేస్ బుక్, ట్విట్టర్ వంటి సోషల్ నెట్ వర్క్‌లను కేవలం అవసరం మేరకే వాడాలని, వ్యక్తిగత ఫోటోలు, సమాచారం పోస్ట్ చేయకుండా కేవలం సమాచార సేకరణకు మాత్రమే ఇంటర్నెట్ ను ఉపయోగించా లని సూచించారు. ద్విచక్ర వాహనం కానీ, ఇతర వాహనాలు కానీ నడపరాదని, దీనికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై, మరియు వారి తల్లిదండ్రులపై కూడా చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తామని అధికారులు హెచ్చరించారు. కాలేజీల్లో ర్యాగింగ్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని,లి దీని వలన మీ బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను కోల్పోతారని విద్యార్థులకు అవగాహన కల్పించారు. అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు.





# యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి

**రాజ్‌కుమార్ సేవా స్ఫూర్తి చిరస్మరణీయం: బొండా ఉమా**

**300 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ**

**రాజ్‌కుమార్ పేరుతో పార్కు ఏర్పాటు**

**కుటుంబానికి ఎమ్మెల్యే బొండా ఉమా అభినందనలు**

అద్వైత,విజయవాడ అక్టోబర్ 5: విజయవాడ: యువకుడు వట్టే రాజ్‌కుమార్ జ్ఞాపకార్థం ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 63వ డివిజన్ ఉడా కాలనీ మెయిన్ రోడ్డులో ఆర్‌కే ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సేవా కార్యక్రమంలో 300 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు, విద్యకు అవసరమైన ఇతర సామగ్రిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. చిన్న వయసులోనే రాజ్‌కుమార్‌ను కోల్పోవడం బాధాకరమని, ఆయన జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల రూపంలో కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు.

రాజ్‌కుమార్ పేరుతో 63వ డివిజన్‌లో పార్కును ఏర్పాటు చేసి, చిన్నారులకు అవసరమైన ఆట వస్తువులు, ఇతర సౌకర్యాలను సొంత ఖర్చులతో కల్పిస్తున్న వట్టే వెంకటేశ్వరరావు కుటుంబాన్ని బొండా ఉమా అభినందించారు. వ్యక్తిగత విషాదాన్ని కేవలం బాధగా మిగిల్చుకోకుండా, అదే జ్ఞాపకాన్ని సమాజ సేవకు మార్గంగా మార్చడం ఆదర్శనీయమన్నారు. పేద విద్యార్థులకు ఏటా పుస్తకాలు, పండ్లు, విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పిస్తున్నారని ప్రశంసించారు. రాజ్‌కుమార్ జ్ఞాపకార్థం చేపడుతున్న సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించి మరింత మంది పేదలకు అండగా నిలవాలని కోరారు.

యువత, విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా వ్యవహరించాలని బొండా ఉమా సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు దూరంగా ఉంటూ విలువైన జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, సమాజ సేవ వంటి సానుకూల అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, వట్టే చందు, మాజీ కార్పొరేటర్ పైడి తులసి, డివిజన్ అధ్యక్షుడు లబ్బా వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.



# మెదడును చదివే కొత్త దారికి గౌరవం

**2026 మెడిసిన్ నోబెల్ ప్రైజ్‌ల ప్రకటన**

**వైద్య విభాగంలో ముగ్గురికి నోబెల్**

**మెదడుపై కీలక పరిశోధన చేసిన సైంటిస్టులు**

అద్వైత, అక్టోబర్ 5: స్టాక్‌హోమ్: మెదడులోని న్యూరాన్లను కాంతితో నియంత్రించే విప్లవాత్మక సాంకేతికతకు ప్రపంచ అత్యున్నత గుర్తింపు లభించింది. కాంతి సాయంతో మెదడులోని నాడీకణాల పనితీరును అర్థం చేసుకునే ఆప్టోజెనెటిక్స్ అభివృద్ధికి విశేష కృషి చేసిన కార్ల్ డైసెరోత్, పీటర్ హెగ్‌మన్, జార్జ్ నాగెల్‌లకు ఈ ఏడాది వైద్యశాస్త్రంలో నోబెల్ పురస్కారం ప్రకటించారు. సోమవారం ప్రారంభమైన నోబెల్ పురస్కారాల ప్రకటనల్లో ముందుగా వైద్య విభాగంలో ఈ ముగ్గురి పేర్లను ప్రకటించారు. హెగ్‌మన్, నాగెల్ పరిశోధనల ద్వారా ఆల్గీలో కాంతికి స్పందించే రోడాప్సిన్ ప్రోటీన్‌ను గుర్తించారు. కాంతి పడినప్పుడు



ఈ ప్రోటీన్ కణాల్లో విద్యుత్ మార్పులకు కారణమవుతుందని వారు నిరూపించారు. అనంతరం డైసెరోత్ ఈ కాంతి-స్పందించే ప్రోటీన్లను న్యూరాన్లలో ఉపయోగించి.. నిర్దిష్ట నాడీకణాలను కాంతి ద్వారా కచ్చితంగా ఆన్ లేదా ఆఫ్ చేయవచ్చని చూపించారు. దీంతో మెదడులోని న్యూరాన్లు కదలిక, జ్ఞాపకశక్తి, భావోద్వేగాలు, ప్రవర్తన వంటి కీలక ప్రక్రియలను ఎలా నియంత్రిస్తాయో అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తలకు శక్తివంతమైన సాధనం లభించింది.

1901 నుంచి ఇప్పటివరకు వైద్యశాస్త్రంలో 116 నోబెల్ పురస్కారాలను ప్రకటించగా, 232 మంది శాస్త్రవేత్తలు ఈ గౌరవాన్ని అందుకున్నారు. వైద్యశాస్త్రంలో నోబెల్ అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా ఫ్రెడరిక్ బ్యాంటింగ్ 32 ఏళ్ల వయసులో ఈ పురస్కారం పొందారు. అత్యధిక వయసులో వైద్య నోబెల్ అందుకున్న వ్యక్తిగా పేటన్ రౌస్ 87 ఏళ్ల వయసులో ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. తాజా పురస్కారంతో మెదడు పరిశోధనల్లో ఆప్టోజెనెటిక్స్ ప్రాధాన్యానికి మరోసారి ప్రపంచస్థాయి గుర్తింపు లభించింది.

# హత్య కేసులో నిందితుడి అరెస్టు

**పరారీలో ఉన్న ఇతడిని ముషీరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు**

అమీర్ హుస్సేన్, క్రైమ్ బ్యూరో చీఫ్



కేసు నమోదు వివరాలు:లి క్రైమ్ నం. 345/2026; దీఘీ సెక్షన్లు 105 మరియు 3(5); ముషీరాబాద్ పోలీస్ స్టేషన్.

నిందితుడి వివరాలు:

A-1: మహమ్మద్ మహర్ సిద్ధిక్ అహమామ్ (అలియాస్ సిద్ధిక్); వయస్సు: 34 ఏళ్లు; చిరునామా: 1-9-55/1, సౌమ్య హాస్పిటల్ దగ్గర, రామ్‌నగర్, హైదరాబాద్; వృత్తి: నిరుద్యోగి.

**కేసు నేపథ్యం/సంఘటన వివరాలు:** 05.09.2026 రాత్రి సుమారు 11:00 గంటలకు పోలీసులకు అందిన ఫిర్యాదులో, ఫిర్యాదుదారు తన 19 ఏళ్ల కుమారుడు బద్రీనాథ్ గురించి పేర్కొన్నారు. బద్రీనాథ్ తన స్నేహితుడితో కలిసి రంగనగర్‌లో జరిగిన 'గణేష్ ఆగమనం' (గణేష్ రాక) కార్యక్రమానికి వెళ్లాడు. రాత్రి 9:00 గంటల సమయంలో బద్రీనాథ్‌కు ఫోన్ చేసినప్పుడు అతను స్పందించలేదు. ఆ తర్వాత, తన కుమారుడిని గాంధీ ఆసుపత్రిలో చేర్చినట్లు ఫిర్యాదుదారుకు సమాచారం అందింది. పరీక్షించిన అనంతరం, అతను అప్పటికే మరణించినట్లు డ్యూటీ డాక్టర్ నిర్ధారించారు. గణేష్ ఆగమన వేడుకల సందర్భంలో జరిగిన పరిస్థితుల కారణంగానే తన కుమారుడు మరణించాడని నిర్ధారించారు. దీనిపై ఫిర్యాదుదారు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

**దర్యాప్తులో వెల్లడైన అంశాలు:** ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిందితుడు సిద్ధిక్ భారీ ఏర్పాట్లు చేశాడు. అతను వేదికలు, ట్రస్సులు (కట్టడపు చట్రాలు), భారీ లైటింగ్, వివిధ బ్యాండ్లు, ఐజీ/సౌండ్ సిస్టమ్‌లు మరియు మైక్రోఫోన్‌లను ఏర్పాటు చేశాడు. భారీ ఐజీ సౌండ్ సిస్టమ్‌లను అమర్చడానికి మరియు బాణసంచా కాల్చడానికి ఈ ట్రస్సులను ఉపయోగించారు. సంబంధిత అధికారుల నుండి నిందితుడు అవసరమైన అనుమతులు పొందలేదని దర్యాప్తులో తేలింది. పోలీసు సిబ్బంది పదేపదే హెచ్చరించినప్పటికీ, నిర్వాహకులు అనుమతించిన పరిమితులను అతిక్రమించారు. సౌండ్ సిస్టమ్‌లు అధిక శబ్దంతో కొనసాగాయి. కార్యక్రమంలో భాగంగా, జనం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పెద్ద శబ్దం చేసే పేలుడు పరికరాలను (కానన్స్) పేల్చారు. దీనివల్ల ఒక్కసారిగా దిగ్భ్రాంతి, తీవ్ర భయాందోళనలు మరియు గందరగోళం నెలకొన్నాయి. ఈ హడావిడి మధ్య... సమీపంలోనే ఉన్న బద్రీనాథ్ స్పృహ తప్పి పడిపోయారు. ఆయన్ని హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు.అరెస్టు వివరాలు: చిక్కడపల్లి డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ACP) శ్రీ జి. రణవీర్ రెడ్డి, పరారీలో ఉన్న నిందితుడు సిద్ధిక్‌ను అరెస్టు చేసి, హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న గౌరవనీయులైన XVII Aజజీవీ కోర్టులో హాజరుపరిచారు. ప్రధాన నిందితుడిని పట్టుకోవడానికి ముషీరాబాద్ పోలీసులు చేసిన నిరంతర కృషి ఫలితంగా ఈ కేసు నమోదైంది. ఈ ఆపరేషన్ శ్రీమతి రక్షిత జగార్గుర్ (ఐజ్రూ, హైదరాబాద్ జోన్), శ్రీ జె. నర్సింహులు (అదనపు ఐజ్రూ, హైదరాబాద్ జోన్), శ్రీ జి. రణవీర్ రెడ్డి ( చిక్కడపల్లి డివిజన్), శ్రీ జి. రాజగోపాల్ రెడ్డి (ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ముషీరాబాద్) మరియు సికింద్రాబాద్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందం పర్యవేక్షణలో నిర్వహించబడింది.

# ఏపీ స్థానిక ఎన్నికలపై సుప్రీంలో కీలక విచారణ

**ఎస్ఐఆర్ పూర్తయ్యాకే ఎన్నికలు.. వైసీపీ పిటిషన్.. శుక్రవారం తీర్పుపై ఉత్కంఠ.. ఎన్నికల షెడ్యూల్‌పై స్పష్టత**

అద్వైత, ఢిల్లీ అక్టోబర్ 5: ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ, వార్డుల పునర్విభజన, సమగ్ర సమాచార సేకరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై న్యాయపోరాటం కొనసాగుతోంది. మున్సిపల్ స్థానిక సంస్థల వార్డుల విభజన ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ఎన్నికల నిర్వహణకు ఏపీ హైకోర్టు అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలో.. ఆ తీర్పును సవాలు చేస్తూ వైసీపీ సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ శుక్రవారానికి వాయిదా పడింది. ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ప్రధాన ప్రతివాదిగా చేర్చారు.




స్థానిక ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా విడుదలయ్యే అవకాశం ఉన్నందున పిటిషన్‌పై అత్యవసరంగా విచారణ చేపట్టాలని వైసీపీ తరపు న్యాయవాది సీజేఐ ధర్మాసనం ముందు ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీనిపై స్పందించిన సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ధర్మాసనం.. ఇదే అంశానికి సంబంధించి మరో పిటిషన్ కూడా పెండింగ్‌లో ఉందని పేర్కొంది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ సరిహద్దుల ఫ్రీజింగ్ నిబంధనలు వార్డుల విభజనకు వర్తించవని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినట్లు సమాచారం. అత్యవసర విచారణ అభ్యర్థనను పరిశీలిస్తామని తెలిపిన ధర్మాసనం.. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

ఇదే సమయంలో బీసీ రిజర్వేషన్ల అంశంపై ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కూడా శుక్రవారమే సుప్రీంకోర్టు ముందుకు రానుంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్, వార్డుల పునర్విభజన, ఎస్ఐఆర్ ప్రక్రియ, బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు వైఖరి కీలకంగా మారనుంది. శుక్రవారం జరిగే విచారణలో వెలువడే ఆదేశాల ఆధారంగా ఏపీలో స్థానిక ఎన్నికల ప్రక్రియ ఏ దిశగా సాగుతుందన్న దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



# కామవరపుకోటలో జోరు వర్షం

**ప్రధాన రహదారులు వరదమయం**

**డ్రైనేజీ ఏర్పాటు చేయాలంటున్న ప్రజలు**

**ఇబ్బందులు పడ్డ చిన్నారులు, మహిళలు**

కామవరపుకోట, అక్టోబర్ 5,

కామవరపుకోట మండల కేంద్రంలో సోమవారం మధ్యాహ్నం జోరు వర్షం కురిసింది. అరగంటకు పైన ఏకధాటిగా వర్షం కురవడంతో ప్రధాన రహదారుల గుండా భారీగా వరద నీరు ప్రవహించింది. ముఖ్యంగా మండల కేంద్రంలోని ప్రధాన సెంటర్లలో వరద నీరు నిలిచిపోయింది. సౌత్ నా సెంటర్, దుర్గా మహల్, పాత సినిమా హాల్, సంత మార్కెట్ స్కూల్ సెంటర్, కళ్యాణ మండపం సెంటర్, చెక్ పోస్ట్, కొత్తూరు బస్టాండ్ మెయిన్ రోడ్డు ఏరియాలలో సక్రమమైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్లపైనే వరద నీరు ప్రవహించింది. ముఖ్యంగా ప్రధాన వీధిలోని ఇరుపక్కల డ్రైనేజీలను స్థానికులు ఆక్రమించి పూర్తిగా పూడ్చివేయటంతో రోడ్లపై వరద నీరు నిలిచిపోతుందని స్థానికులు పేర్కొంటున్నారు. స్కూల్ వదిలే సమయానికి దుర్గా మహల్ వద్ద రోడ్డుపై అడుగుమేర వరద నీరు చేరుకోవటంతో విద్యార్థులు, మహిళలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇదిలా ఉండగా ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించడంతో పాటు, డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి, డ్రైనేజీలు మూయకుండా అడుగడుగు కు నీరు వెళ్లేలా ఇనప గడులు ఏర్పాటు చేసేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.






# సువేందు అధికారికి విజయవాడ ఉత్సవ్--2.0 ఆహ్వానం

**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎం సువేందు ఆహ్వానం**

**రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక**

అద్వైత, పశ్చిమ బెంగాల్ అక్టోబర్ 5: పశ్చిమ బెంగాల్: విజయవాడలో ఘనంగా నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్--2.0కు పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారిని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆహ్వానించారు. పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారిని కలిసిన రామ్మోహన్ నాయుడు.. ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ముఖ్యమంత్రి సువేందు అధికారిని కోరారు. అలాగే నగరంలో నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్--2.0లో పాల్గొని విజయవాడ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, కళా వైభవాన్ని ఆస్వాదించాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ప్రత్యేకతలు, నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాల గురించి రామ్మోహన్ నాయుడు వివరించారు.

# వెంకీ 'ఏకే 47' విడుదలపై సస్పెన్స్.. అసలు తేదీ ఏది?

విక్టరీ వెంకటేష్, త్రివిక్రమ్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న 'ఆదర్శ కుటుంబం హౌస్ నంబర్ 47' (ఏకే 47) సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. కుటుంబ కథాంశంతో రూపొందుతున్న ఈ చిత్రాన్ని తొలుత 2026 వేసవిలో విడుదల చేయాలని భావించారు. ఆ తర్వాత అక్టోబరు 2కి, అనంతరం అక్టోబరు 9కి విడుదల తేదీని మార్చారు. ఇప్పుడు అక్టోబరు 9న విడుదలపై మరోసారి సందిగ్ధత నెలకొన్నట్లు ప్రచారం జరుగుతోంది. అక్టోబరు 16న వస్తుందా? అక్టోబరు 9న సినిమా విడుదల కాకపోతే ప్రత్యామ్నాయంగా అక్టోబరు 16 తేదీని పరిశీలిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అయితే ఆ వారాంతంలోనే రజినీకాంత్ నటించిన 'జైలర్ 2', విజయ్ దేవరకొండ-రష్మిక మందన్న జంటగా తెరకెక్కిన 'రణబాలి' సినిమాలు ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.




# మూడు బ్రేకప్స్.. సుప్రీత సంచలన వ్యాఖ్యలు

ప్రముఖ నటి సురేఖా వాణి కుమార్తెగా సినీ ప్రేక్షకులకు పరిచయమైన సుప్రీత.. తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉండే ఆమె.. టీవీ కార్యక్రమాలతో పాటు సినిమాల్లోనూ సందడి చేస్తోంది. తాజాగా ఓ టీవీ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన పలు విషయాలను వెల్లడించింది. తన జీవితంలో ఇప్పటివరకు మూడు ప్రేమ బంధాలు ముగిశాయని తెలిపింది. రెండో ప్రేమతో తీవ్ర ఇబ్బందులు మొదటి ప్రేమను తాను పెద్దగా సీరియస్‌గా తీసుకోలేదని సుప్రీత చెప్పింది. చిన్నతనంలో కలిగిన క్రష్ లాంటిదేనని పేర్కొంది. అయితే రెండో ప్రేమ మాత్రం తన జీవితంపై తీవ్ర ప్రభావం చూపించిందని వెల్లడించింది. దాదాపు రెండున్నరేళ్ల పాటు కొనసాగిన ఆ బంధం తనకు ఎంతో బాధను మిగిల్చిందని చెప్పింది. ఆ సంబంధం నుంచి బయటకు వచ్చిన తర్వాత కూడా దాని ప్రభావం కొంతకాలం కొనసాగిందని తెలిపింది.





# సినిమాలకే గుడ్‌బై చెప్పాలనుకున్న శ్రుతి హాసన్

విలక్షణ నటుడు కమల్ హాసన్ కుమార్తెగా చిన్న వయసులోనే సినీ ప్రపంచానికి పరిచయమైన శ్రుతి హాసన్.. నటిగా, గాయనిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అయితే కథానాయికగా కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో మాత్రం ఆమెకు ఎన్నో సందేహాలు ఎదురయ్యాయట. ముఖ్యంగా తన తొలి హిందీ చిత్రం 'లక్' తర్వాత ఒక దశలో సినిమాలను వదిలేయాలని కూడా భావించినట్లు శ్రుతి గతంలో వెల్లడించింది. చిన్నప్పుడే సినిమాలతో పరిచయం కమల్ హాసన్ నటించిన పలు చిత్రాల్లో బాలనటిగా కనిపించిన శ్రుతి.. ఆయన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన 'హే రామ్'లోనూ నటించింది. ఇందులో సర్దార్ వల్లభభాయ్ పటేల్ కుమార్తె పాత్రలో కనిపించింది. ఆ పాత్రలో నటించేందుకు తన తండ్రి కమల్ హాసన్ ప్రోత్సహించారని శ్రుతి గతంలో చెప్పింది. అయితే చిన్నతనంలో సినిమాలపై పెద్దగా ఆసక్తి లేకపోయినా.. కుటుంబ నేపథ్యం కారణంగా సినీ వాతావరణాన్ని దగ్గరగా చూసింది. 'లక్' తర్వాత నమ్మకం తగ్గింది 2009లో 'లక్' చిత్రంతో కథానాయికగా శ్రుతి హాసన్ వెండితెరకు పరిచయమైంది. అయితే ఆ సినిమా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అంతేకాదు.. తెరపై తన నటనను చూసుకున్న తర్వాత శ్రుతి కూడా సంతృప్తి చెందలేదట. తాను సరిగా నటించలేకపోయాననే భావనతో సినిమాల్లో కొనసాగకపోవడమే మంచిదని ఒక దశలో అనుకున్నట్లు తెలిపింది. సినీ రంగం నుంచి తప్పుకోవాలనే ఆలోచన కూడా వచ్చిందని చెప్పింది. పట్టుదలతో స్టార్ హీరోయిన్‌గా అయితే అక్కడితో తన ప్రయాణాన్ని ముగించకూడదని శ్రుతి నిర్ణయించుకుంది. తనలోని నటిని నిరూపించుకోవాలనే పట్టుదలతో వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ నటనను మెరుగుపరుచుకుంది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో వరుస చిత్రాలు చేస్తూ ప్రేక్షకుల్లో గుర్తింపు సంపాదించింది. ముఖ్యంగా తెలుగు చిత్రాల్లో వరుస విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. కమర్షియల్ చిత్రాలతో పాటు విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది.

# సంజయ్ దత్ వివరణ.. ఆ మాటలన్నీ స్క్రిప్టే

బాలీవుడ్ సీనియర్ నటుడు సంజయ్ దత్ చేసిన వ్యాఖ్యలు ఇటీవల సామాజిక మాధ్యమాల్లో చర్చకు దారితీశాయి. దేశంలో గతంలో ఉన్నంత శాంతి ప్రస్తుతం కనిపించడం లేదంటూ ఆయన ఓ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవడంతో సంజయ్ దత్ తాజాగా స్పందించి వివరణ ఇచ్చారు. తాను మాట్లాడిన మాటలు ముందుగానే సిద్ధం చేసిన సంభాషణలో భాగమేనని స్పష్టం చేశారు. గాంధీ జయంతి కార్యక్రమంలో వ్యాఖ్యల గాంధీ జయంతి సందర్భంగా జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సంజయ్ దత్‌ను దేశంలో ప్రస్తుత పరిస్థితులపై ప్రశ్నించారు. భారతీయులు మంచి మనసున్నవారని, అతిథి మర్యాదల్లో ముందుంటారని పేర్కొన్న ఆయన.. ప్రస్తుతం తనకు గతంలో ఉన్నట్లుగా శాంతి కనిపించడం లేదని వ్యాఖ్యానించారు. దేశంలో శాంతి, ప్రేమ, ఐక్యత నెలకొనాలని కోరుకుంటున్నానని చెప్పారు. అదే కార్యక్రమంలో ఐదు నిమిషాల పాటు ప్రధానమంత్రిగా ఉండే అవకాశం వస్తే ఏం చేస్తారని సంజయ్ దత్‌ను ప్రశ్నించారు.



# మహిళలపై ద్వంద్వ వైఖరిపై సమంత ప్రశ్నలు

నటి సమంత రూత్ ప్రభు మరోసారి సామాజిక అంశంపై తన గళాన్ని వినిపించారు. మహిళల విషయంలో సమాజం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని ప్రశ్నిస్తూ ఆమె సామాజిక మాధ్యమంలో చేసిన ఓ పోస్టు చర్చనీయాంశంగా మారింది. లింగ వివక్ష, పురుషాధిక్యత, మహిళలపై నిందలు వేయడం వంటి అంశాలను ప్రస్తావిస్తూ సమాజ ఆలోచనా విధానంలో మార్పు రావాల్సిన అవసరాన్ని ఆమె సందేశం ద్వారా సూచించినట్లు తెలుస్తోంది. పురుషులను ఎందుకు ప్రశ్నించరు? సమంత తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో 'మనం ఇప్పటికీ మార్పు తీసుకురాగలం' అనే ఆలోచనతో కూడిన సందేశాన్ని పంచుకున్నారు.





# చిరంజీవి-బాలకృష్ణలతో సినిమా.. బోయపాటి కీలక వ్యాఖ్యలు

మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ కలిసి ఒకే సినిమాలో నటిస్తే ఎలా ఉంటుందన్న ఆసక్తి అభిమానుల్లో ఎప్పటి నుంచో ఉంది. గతంలో బాలకృష్ణ 50 ఏళ్ల సినీ ప్రయాణం వేడుకల్లో చిరంజీవి స్వయంగా దర్శకుడు బోయపాటి శ్రీనుకు ఈ కాంబినేషన్‌పై సవాల్ విసిరారు. ఇద్దరు అగ్ర కథానాయకులతో సినిమా చేయాలని కోరడంతో అప్పటి నుంచి ఈ మల్టీస్టారర్‌పై చర్చ జరుగుతూనే ఉంది. తాజాగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్న బోయపాటి శ్రీను ఈ ప్రతిష్ఠాత్మక కాంబినేషన్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక ప్రాజెక్ట్ అవుతుందన్న బోయపాటిచిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున తెలుగు చిత్ర పరిశ్రమకు నాలుగు స్తంభాల్లాంటి వారని బోయపాటి పేర్కొన్నారు. అలాంటి ఇద్దరు దిగ్గజ కథానాయకులను ఒకే సినిమాలో చూపించే అవకాశం వస్తే అది తనకు ఎంతో ప్రత్యేకమైన విషయమని అన్నారు. ఇద్దరితో కలిసి సినిమా చేయడం సాధారణ ప్రాజెక్ట్‌లా కాకుండా మరో స్థాయిలో ఉంటుందని అభిప్రాయపడ్డారు. కథ, కాల్‌షీట్లే కీలకం అయితే చిరంజీవి, బాలకృష్ణలను ఒకే సినిమాలోకి తీసుకురావడం అంత సులభమైన విషయం కాదని బోయపాటి తెలిపారు. ఇద్దరు హీరోలకు సమాన ప్రాధాన్యం ఉండేలా కథ సిద్ధం చేయడంతో పాటు.. వారి కాల్‌షీట్లు, పాత్రలు, ఇతర బాధ్యతలను సమన్వయం చేసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. కేవలం ఆలోచన ఉంటే సరిపోదని, పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాల్సి ఉంటుందని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది. అభిమానుల కోరిక నెరవేరేనా? చిరంజీవి, బాలకృష్ణలను ఒకే తెరపై హీరోలుగా చూడాలన్నది ఇరు హీరోల అభిమానుల చిరకాల కోరిక. గతంలో వీరిద్దరూ పలు సందర్భాల్లో కలిసి కనిపించినప్పటికీ.. ఒకే సినిమాలో కలిసి నటించడం మాత్రం జరగలేదు. బోయపాటి తాజా వ్యాఖ్యలతో ఈ కాంబినేషన్‌పై మరోసారి ఆసక్తి పెరిగింది. అయితే ఇప్పటివరకు ఈ సినిమాపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ప్రస్తుతం ఇది ఆలోచన, చర్చల దశలోనే ఉంది. భవిష్యత్తులో సరైన కథ, సమయం కుదిరితే ఈ ప్రతిష్ఠాత్మక కలయిక కార్యరూపం దాల్చుతుందేమో చూడాలి.



# రజినీకాంత్‌తో సినిమా ఎప్పుడంటే.. అట్లీ క్లారిటీ

సూపర్‌స్టార్ రజినీకాంత్‌తో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ సినిమా చేయనున్నాడంటూ కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలో తలైవాతో సినిమా ఎప్పుడు ఉంటుందనే దానిపై అట్లీ తాజాగా స్పందించాడు. తన సినిమాల మధ్య ఎక్కువ సమయం తీసుకుంటానని, కథ, ప్రణాళిక, చిత్రీకరణపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టాల్సి ఉంటుందని చెప్పాడు. నిమా లేనట్టే.. ఓ కార్యక్రమంలో అట్లీ మాట్లాడుతూ.. ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో సినిమాను ప్రారంభించకుండా స్క్రిప్ట్, ప్రణాళిక, అమలుపై ఎక్కువ సమయం కేటాయిస్తానని తెలిపాడు. ప్రస్తుతం అల్లు అర్జున్‌తో తెరకెక్కిస్తున్న 'రాకా' చిత్రంతో బిజీగా ఉన్నట్లు చెప్పాడు. ఈ నేపథ్యంలో రజినీకాంత్‌తో తన తదుపరి సినిమా ఎప్పుడు ఉంటుందనేది ఇప్పుడే చెప్పడం కష్టమనే సంకేతాలు ఇచ్చాడు. దీంతో రజినీకాంత్, అట్లీ కాంబినేషన్‌పై వస్తున్న ప్రచారానికి ప్రస్తుతానికి స్పష్టత లభించనట్లయింది. తలైవాతో సినిమా కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు ఇప్పట్లో అలాంటి ప్రాజెక్ట్ ప్రారంభమయ్యే సూచనలు కనిపించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రజినీ చేతిలో వరుస సినిమాలు రజినీకాంత్ ప్రస్తుతం నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'జైలర్ 2'లో నటిస్తున్నాడు. ఈ సినిమా అక్టోబరు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. మరోవైపు అశ్వత్ మారిముత్తు దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ధర్మన్'లోనూ ఆయన నటిస్తున్నారు. 'రోబో'కు అట్లీ అసిస్టెంట్ డైరెక్టర్ రజినీకాంత్‌తో అట్లీకి గతంలోనే ఓ ప్రత్యేక అనుబంధం ఉంది. శంకర్ దర్శకత్వంలో రజినీకాంత్ హీరోగా తెరకెక్కిన 'రోబో' చిత్రానికి అట్లీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు. దీంతో భవిష్యత్తులో వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందా? అనే ఆసక్తి అభిమానుల్లో కొనసాగుతోంది.

"This newspaper/periodical is published by KALIDINDI SUMALATHA from 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA - 500020. on behalf of **RS USAR PUBLICATIONS**, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by **KALIDINDI SUMALATHA** at **KING DIGITAL OFFSET PRINTERS**, 1-7-750/1-3, F 103, SRUTHI SADAN APTS ST PIOUS SCHOOL ROAD, RAMNAGAR, HYDERABAD, TELANGANA – 500020. **PRGI NO: TGTEL/26/A2948**, Email: rsusarp@myyahoo.com, 9849350555, 9515121467